VISALAANDHRA Phone 5301

ఉదయం

Regd. No. H 203

విశాలాంధ్ర

నంపుటి 17, సంచిక 316] విజయవాడ 28—2—1968 బుధవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచి 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు 51-00
6 నెలలకు	రు 22-00	....	రు. 25-50
3 నెలలకు	రు. 11-25	....	రు. 12-75
నెలకు	రు. 3-75	....	రు. 4-25

రక్షణ దళాలకు ఒకే బడ్జెటు

పబ్లిక్ అకౌంట్సు కమిటీ నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

సైనిక, నౌకా, వైమానిక విభాగాలకు వేరువేరు బడ్జెటు బదులు ఒకే బడ్జెటును ప్రవేశపెట్టవలసిందని అంచనాల కమిటీ, పబ్లిక్ అకౌంట్సు కమిటీ ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతిపాదనను నిరాకరించాయి.

1968-69 వ సంవత్సరపు సాధారణ బడ్జెటుతోబాటు పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి సిద్ధం చేసిన ఒకే ఒక రక్షణశాఖ బడ్జెటును పరిశీలించడానికి అంగీకరించాయి.

అన్ని దేశాలలో సామ్రాజ్యవాద వ్యతిరేకసంఘటనల ఆవశ్యకత

బుడాపెస్టు సమాలోచనా సభలో హంగరీ కమ్యూనిస్టు నాయకుడు కాదార్ ప్రసంగం

బుడాపెస్టు, ఫిబ్రవరి 26

ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనలు ఏర్పడటం అవసరం అని హంగరీ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి జానోస్ కాదార్ నేడిక్కడ ప్రారంభమైన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమాలోచన సభలో చెప్పారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి, యీ నాడు దానికి ఒక కేంద్రం అవసరం లేదని ఆయన చెప్పారు. ఏ ఒక్క పార్టీ కూడా తన అభిప్రాయాలను, మిగతా కమ్యూనిస్టు పార్టీలన్నీ ఆమోదించాలని ఎట్టు పట్టడానికి వీలేదు. అయితే మన అందరికీ ఉమ్మడి శత్రువు ఒకటే. మన ప్రయోజనాలన్నీ ఒకటే అని కాదార్ వివరించారు.

నేడిక్కడ అధికారికంగా ప్రారంభమైన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమాలోచనా సభకు మొత్తం 85 పార్టీల ప్రతినిధులు హాజరవుతున్నట్లు రాయిటర్ వార్తాసంస్థ తెలియచేసింది.

"సామ్రాజ్యవాదులు ఎంతగా తెగించినా ప్రజల స్వాతంత్ర్యేచ్ఛను తుడుముట్టివేయలేరు. 'వియత్నాం ప్రజలు జనవరి, ఏ జనవరి మాసాల్లో అమెరికన్ సామ్రాజ్యవాదులపై తీసిన గట్టిదెబ్బలే దీనికి ప్రత్యక్ష నిదర్శనం' అన్ని కాదార్ అన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమంలో సరికొత్త హోదాతో కూడిన సమస్యలు, సామ్రాజ్యవాదంపై ఉమ్మడి పోరాటం ఆవశ్యకతను గురించి ఆయన తన 20 నిముషాల ప్రసంగంలో నొక్కి చెప్పారు.

రుమేనియా ప్రతినిధుల ఆగమనం

రుమేనియా కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి వర్గం నిన్న ఉదయమే యిక్కడకు వచ్చింది. వారు కూడా యీ సమావేశంలో పాల్గొంటున్నారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి వర్గానికి సుప్రసిద్ధ మార్క్సిస్టు సిద్ధాంతవేత్త మిఖైల్ సుసోవ్ నాయకత్వం వహిస్తున్నారు. ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలు అని పిన్నవైనా, పెద్దవైనా అని అన్నీ సరిసమాన హోదా గలవేనని ఆయన ప్రకటించారు.

ఉత్తర వియత్నాం, ఉత్తర కొరియా కమ్యూనిస్టుపార్టీలు, యీ సమాలోచన సభకు తాము హాజరుకాలేకపోతున్నందుకు విచారం వ్యక్తంచేస్తూ సందేశాలు పంపాయి.

అవిశ్వాసతీర్మానంపై లోక్‌సభలో చర్చ ప్రారంభం

కచ్ తీర్పుపై మధోక్ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

కచ్ సమస్యపై అంతర్జాతీయ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు రాజకీయ ఎత్తుగడలతో తూగుతున్నట్టిదనీ, ట్రిబ్యునల్ తనముందుంచబడిన వాదనలను మించి తీర్పు ఇచ్చిందనీ నేడు లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ బలరాజ్ మధోక్ అన్నారు.

కేంద్ర మంత్రివర్గంపై తన అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆయన, ట్రిబ్యునల్ తీర్పును ప్రభుత్వం నిరాకరించాలని అన్నారు.

దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను బహుళత కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

కచ్ సమస్యను అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించటాన్ని ప్రభుత్వం నిరాకరించి ఉండాల్సిందని ఆయన అన్నారు.

ప్రస్తుతంతీర్పునునిరాకరించటంద్వారా మంచి నమ్మకంతో చెడుఒప్పందానికి భారతదేశం అంగీకరించిందనీ. అయితే ఎవిధ తప్పుతీర్పును భారతదేశం అంగీకరించదనీ ప్రపంచానికి తెలియ జెప్పాలని ఆయన అన్నారు.

తెలంగాణాలో రెండు మూడు ప్రాంతాలలో కొద్దిపాటి జల్లులతో కూడినవర్షం ఒకటి రెండు రోజులలో పడవచ్చును.

కమ్యూనిస్టుపార్టీలన్నీ సమానహోదా గలవేనని ఉద్ఘాటన

హరిజన యువకుని సజీవ దహనం

కృష్ణాజిల్లా కంచికచర్లలో ఘోరదురంతం

[విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి]

కంచికచర్ల, ఫిబ్రవరి 27

కృష్ణాజిల్లా కంచికచర్ల గ్రామంలో ఫిబ్రవరి 24 వ తేదీన కొందరు వ్యక్తులు ఒక హరిజన యువకుని బంధించి వంటిపై కిరోసిన్ పోసి నిప్పంటించి పూర్తిగా కాల్చివేశారు. మరణావస్థలోనున్న ఆయువకుని కంచికచర్ల పోలీసులు నందిగామ గవర్నమెంటు ఆస్పత్రిలో చేర్చించారు.

యువకుని పరిస్థితి విషమించినందున ఆస్పత్రి అధికారులు విజయవాడకు పంపినారు. 26 వ తేదీన విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆ యువకుడు అసువులుబాసాడు.

ఈ హత్యకు కారకులైన వ్యక్తులపై నేటి వరకు కంచికచర్ల పోలీసులుగాని, పై అధికారులుగాని ఏ నిర్దిష్ట చర్యలు తీసుకోలేదు. సజీవ దహనకాండ కేసును పై అధికారులద్వారా పరువుపరిచో మాఫీ చేయ ప్రయత్నాలను హత్య కారకులైన దుష్టులు చేస్తున్నట్టు సమాచారం బలమైన వదంతులు వ్యాపించి యున్నవి.

ప్రభుత్వం వెంటనే ఈ దారుణ కృత్యాలపై తగిన చర్యతీసుకొని ప్రజలకు రక్షణ కల్పించవలసి యున్నది

బైజ్నెవ్‌తో ఉత్తర కొరియా రక్షణ మంత్రి భేటీ

మాస్కో, ఫిబ్రవరి 27

ఉత్తర కొరియా రక్షణ మంత్రి జనరల్ కిమ్‌వాంగ్ నిన్న మాస్కోలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్‌ను కలుసుకున్నారు. వారిరువురిమధ్య అత్యంతమైత్రి పూర్వకంగా సంభాషణలు జరిగాయని, ఆ తరువాత ఒక అధికార ప్రకటన వెలువరించింది.

ఉత్తర కొరియాలో చిక్కుపడిన అమెరికా గూఢచారి నౌక ప్యూబిలో వ్యవహారం గురించి, ఉత్తర దక్షిణకొరియాల మధ్య పోరాట విరమణరేఖవద్ద అమెరికా, దక్షిణ కొరియాలు కలిసి జరుపుతున్న కవ్వింపుచర్యలు తీవ్రమవుతున్న పరిస్థితుల గురించి వారు ప్రధానంగా సమాలోచించుకొని వుండవచ్చునని రాజకీయ పరిశీలకులు పూహిస్తున్నారు.

గత శుక్రవారంనాడు జరిగిన సోవియట్ ఎర్రసైన్యం 50 వ వార్షికోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన ఉత్తరకొరియా పైన్ ప్రతినిధివర్గానికి, జనరల్ కిమ్‌వాంగ్ నాయకత్వం వహించుచున్నారు.

పాక్-జోర్డాన్లమధ్య టెలీకమ్యూనికేషన్ సంబంధాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

పాకిస్తాన్ జోర్డాన్‌ల మధ్య నేడుగా టెలిగ్రామ్, టెలిఫోన్ వగైరా సేవలు ప్రారంభం కానున్నవి.

ఉభయ దేశాల కమ్యూనికేషన్‌ల మంత్రులు గతఆదివారంనాడురావల్‌పిండిలో సమావేశమై ఈ నిర్ణయాన్ని గైకొన్నట్లు పాకిస్తాన్ రేడియో తెలిపింది

జోర్డాన్‌కు విమానాల రూపంలో సాంకేతిక సహాయం టెలీకమ్యూనికేషన్‌లలో శిక్షణ సౌకర్యాలనందివ్వడం పాకిస్తాన్ సహాయం చేస్తుందనికూడా నిర్ణయించారు.

ఉభయ దేశాలమధ్య వైమానిక, నౌకా సర్వీసులుకూడా పెంపొందించుకోవడమేకాక చర్చలు జరిగినట్లు రేడియో తెలిపింది.

పంజాబ్, హర్యానా, మైసూర్, బీహార్ రాష్ట్రాలలో అతిత్వరలో వ్యవసాయక్షేత్రాలను కేంద్రంఏర్పాటుచేసే ప్రయత్నంలో వుంది.

ఈ నెల 26 వ తేదీన విజయవాడజిల్లా వల్లూరు గ్రామపరిధిలో 40 సంవత్సరాల క్రిందట తెలియని మనిషి శవం దొరికింది.

జాతీయ ప్రశ్నోత్తరాలు

గ్రామోద్యోగుల వేతనాల పెంపుకు మంత్రి నిరాకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 2

రాష్ట్రంలోని 28,000 పైచిలుకు గ్రామాలను 6 వేల యూనిట్లుగా ఏర్పరచి వీటిపై పనుత్వ కార్య నిర్వహకులుగా యూనిట్ ఆఫీసర్లను నియమించే పథకం ప్రభుత్వ పరిశీలనలో వుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వి. రాజు నేడు శాసనసభలో చెప్పారు. ఆ యూనిట్ ఆఫీసర్లకు గ్రామోద్యోగులపై పర్యవేక్షణ అధికారాలు కూడా వుంటాయి.

గ్రామోద్యోగులు, వారి విధులగురించిన ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి, ప్రతిపాదనలో వున్న యూనిట్ ఆఫీసర్లు 6 వేల మంది వి.ఎల్.డబ్ల్యూల నుండి, మరో ఎమ్మెల్యుండి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లనుండి తీసుకోవడమని చెప్పారు.

తాలూకా, గ్రామస్థాయి పరిపాలనను సమన్వయీకరించేందుకు, రెవెన్యూ పునర్వ్యవస్థీకరణ విషయంపై నేగాక ఎన్నుల పునర్వ్యవస్థీకరణ, పంచాయతీ సంస్థలు విధించే లెవీపునర్వ్యవస్థీకరణ విషయంలోను సమగ్రమైన పరిశీలనకు ఇటువంటి పునర్వ్యవస్థీకరణ అవసరమని చెప్పారు.

ఈ పథకంపై త్వరలో నిర్ణయం తీసుకోనబడుతుందని, వచ్చే ఏప్రిల్ నుండి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరం నుండి దీనిని అమలు జరపడం మొదలు కావచ్చునని శ్రీ కె. గోవిందరావు (కమ్యూ) అనుబంధ ప్రశ్నకు మంత్రి జవాబుగా చెప్పారు.

గ్రామోద్యోగులకు పూర్తికాలం ప్రభుత్వోద్యోగుల స్థాయి కల్పించాలని, వారి వేతనం ఎల్, డి, సి. ల వేతనంకన్నా తక్కువ వుండరాదన్న సూచనను మంత్రి తిరస్కరించారు.

వారికి ఎటువంటి స్థాయి యివ్వడానికి ప్రభుత్వానికి అభ్యంతరంలేదు. అయితే అధికంగా దనంమాత్రం ఇవ్వలేమన్నారు

గ్రామ పరిపాలన వలన సంవత్సరానికి ప్రభుత్వ జమానాకు రు 3.5 కోట్లు అప్పు అవుతున్నదని పేర్కొన్నారు. వారి పూర్తికాలం ఉద్యోగులను చేయడం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర స్థాయిని చేరుతుందన్నారు.

గ్రామోద్యోగులకు తెలంగాణా పద్ధతి ప్రకారం కమిషన్, వేతనాల ఇవ్వడానికి మంత్రి అభ్యంతరం చెప్పలేదు

ప్రశ్నోత్తరాల గంట వ్యవధిలో 40 నిముషాలకు పైగా గ్రామోద్యోగుల వారి భవిష్యత్తు గురించిన ప్రశ్నలకే సమాధానాలు చెప్పారు.

శ్రీ టి. సి. రాజన్ (డి. ఎస్.) ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ గ్రామ మునిసిఫ్‌ల కర్తవ్యాలు, హోదాపై ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించ బడుతున్నారని చెప్పారు. శ్రీ రాజన్ అనుబంధ ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ గ్రామోద్యోగులు తెలుపు సౌకర్యానికి, ఎస్టేట్‌లకు అప్పులు కార్యాలు, ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనా నిబంధనలు వీరికి వర్తింపజేయనున్నారు. వారు రాజకీయాలలో పాల్గొనడం నిషిద్ధమని చెప్పారు

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (కమ్యూ) అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గ్రామోద్యోగుల వంశపారంపర్య పద్ధతి విరమించి నిబంధనలు ఇవ్వడం జరిగినదని కూడా, రాజ్యాంగంలోని 310 అర్టికల్ క్రింద ప్రభుత్వం కొత్త నిబంధనలను రూపొందించేస్తున్నదన్నారు

శ్రీయుతులు తంగిరాల సత్యనారాయణ (సి. పి. ఎస్.) ఎస్. ఆర్. ఎ. ఎస్ అప్పలనాయుడు (డి. ఎస్.) ఇరి బిళ్లపల్లి (ఎస్ ఎస్ పి), పి.వి. కె. రావు (ఇండి.)ల ప్రశ్నకు జవాబిస్తూ గ్రామాల (గ్రామాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన ఉన్నతస్థాయి కమిటీ సిఫారసులను ప్రభుత్వం తిరస్కరించిందని అని గ్రామోద్యోగులను పెద్దఎత్తున రిట్రెంచ్ చేసేయడం దారి తీస్తుందని శ్రీ రాజు చెప్పారు.

నూతన భూమిపన్ను పద్ధతి ప్రకారం గ్రామోద్యోగులకు ధారం పెరిగిందని అంగీకరించారు. అదనపు చెల్లింపు మంజూరు చేయబడిందని, ఈ సంవత్సరం దీని వలన ప్రభుత్వానికి రు 50 లక్షల వ్యయం కాగలదని అందరా అని చెప్పారు.

సేలం జిల్లాలో విద్యాసంస్థలు మూసివేత

సేలం, ఫిబ్రవరి 27

విద్యార్థుల హిందీ వ్యతిరేక ఆందోళన పరిధిగా జిల్లాలోని కళాశాలలు, హైస్కూళ్ళు అన్నింటిని నిర్బంధంగా మూసివేస్తూ నేడు సేలంజిల్లా కలెక్టరు ఉత్తర్వు చేశారు.

500 మందికి పైగా విద్యార్థులు నేడు ప్రదర్శన జరిపి అనంతరం బోనస్ స్టాండ్‌లో బహిరంగసభ జరిపారు.

రెండు బిర్లా జౌళి మిల్లులపై కేసులు

లోక్‌సభలో వాణిజ్యమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

బిర్లా కంపెనీలపై వచ్చిన నేరాలపై ఉచితానుచిత పరిశీలన జరిపిన తర్వాత రెండు జౌళిమిల్లులపై న్యాయ స్థానంలో కేసులు దాఖలు చేశామని నేడు వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ యశుడు కె అనిరుద్దన్ విశ్వనాథ్ మీనన్‌కు సమాధానమిస్తూ మంత్రి ఇంకా నెలల పరిశీలన జరగవలసి ఉందనీ విచారణ పూర్తి అవడంతోనే మిగిలిన కంపెనీలపై గూడా కేసులు వేయగలమని మంత్రి అన్నారు

ఇదివరకు హెన్నాలజీ ఇన్‌స్టిట్యూట్, పట్నంలోని బిర్లా జౌళిమిల్లులపై డిసెంబరునెల 15 వ తేదీన పెట్టిన కేసులు ఈనెల 19వ తేదీన కోర్టువేయబడినవని అయన అన్నారు

ఇటీవల ఒక బిర్లాజౌళిమిల్లుపై జరిపిన దాడిలో 12,000 అంగాలను సంబంధించిన కాగితాలను జప్తుచేసుకున్నామని వాటి వివరాలు తెలుపడం అసాధ్యమని ఆయన అన్నారు.

ఏ విధమైన ఒత్తిడులకు లోనుకాకుండా విచారణ జరపండాలన్న శ్రీ విశ్వనాథమేనన్ ప్రశ్నకు జవాబు చెప్పుచూ విచారణ నిర్మోహమాటంగా జరుపుతున్నామనీ ఈ కేసులో బిర్లాలకు ఏమీ సంబంధంలేదనీ అమిత్రులను వ్యతిరేకంగా మాత్రమే కేసులు నడిపిస్తున్నామనీ ఆయన అన్నారు.

భవిష్యత్తులో బిర్లా కంపెనీలపై విచారణ జరిపే కమీషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలా అని ప్రశ్నించిన శ్రీ కామేశ్వర్ సింగ్‌కు భవిష్యత్తు గురించి జాతీయ చెప్పలేనని మంత్రి అన్నారు.

బిర్లా జౌళి మిల్లులపై పెట్టిన కేసులు ఎగుమతుల కంట్రోలును ఉల్లంఘించినదానికి సంబంధించినవని మంత్రి అన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులసమ్మె

మద్రాసు, ఫిబ్రవరి 27

గుండీలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సమ్మెకు తరగతులకు గైర్హాజరయ్యారు.

ఇండియన్ రైల్వేఇంజనీరింగ్ సర్వీసులో ప్రవేశానికి ప్రవీణ స్థాయి హిందీలో అర్హత గల ఉత్తీర్ణులు కావాలన్న నిబంధనకు నిరసనగా నేడు రెండవరోజు సమ్మెజరిపారు.

ఆంధ్ర (అంధ) కాంగ్రెస్ అవివేకం

జాతీయోద్యమ ఆంధ్ర నాయకులలో అగ్రగణ్యులైన మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తి పంతులవారి, ఎర్రుపాలెం కాలము జైళ్ళకు వెళ్ళినదీ తెలుపవలసిందిగా ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ ఆయన కుమార్తె శ్రీమతి రాజేశ్వరీ రాజకీయ బాధితులారిగా పెట్టుకొన్న దరఖాస్తుపై ప్రశ్నలువేసి త్రిప్పి పంపినట్లు నేడు శాసన సభలో శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య తెలియజేశారు.

రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు సమాధానం చెపుతూ ఆమెను రాజకీయ బాధితుల జాబితాలో చేర్చనవి ఇతర విషయాలుకూడా త్వరలోనే పరిశీలించవలసినవని చెప్పారు.

ఈ ప్రశ్నకు సమాధానమూ రాజకీయ బాధితుల దరఖాస్తులు పెట్టుకొన్న గడువు 1968 మార్చి 31 వ తేదీ యని బహుశా ఇంకా పొడిగించకపోవచ్చని తెలియచేశారు.

సూరత్ మున్సిపల్‌కు రు. 55 లక్షల అప్పు

సూరత్, ఫిబ్రవరి 27

ప్రకాశంకేంద్ర పరిధిలో ఆమోదం పొందిన మిత్రం జీవిత భీమా సంస్థ సూరత్ మున్సిపల్ కార్పొరేషన్‌కు రు. 55 లక్షల మంజూరు చేస్తున్నది ఈ అప్పుకు గుజరాత్ ప్రభుత్వం హామీ ఉంది. నీటి సరఫరాకు, మార్కెట్ మురికి కాల్వల నిర్మాణానికి ఈ డబ్బును వినియోగిస్తారు.

జెకోస్లావేకియాచే భారత్ నుండి రు. $4\frac{1}{2}$ కోట్ల విలువ చేయు చర్మాల కొనుగోలు

ఉభయ దేశాల మధ్య ఒప్పందం

కలకత్తా, ఫిబ్రవరి 28

కలకత్తాలోని నేషనల్ టానరీకంపెనీ నుండి సుమారు రు. 4.5 కోట్ల విలువచేయు తయారైన చర్మాలు కొనడానికి జెకోస్లోవేకియా చర్మ సంస్థతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

తయారైన చర్మాల ఎగుమతి అభివృద్ధి మండలి, చర్మ ఉత్పత్తిదారుల అధ్యక్షులు, నేషనల్ టానరీ అధ్యక్షులు శ్రీ సంజీవుల్ నేడు ఒక వర్తమాన గోష్ఠిలో పై విషయాన్ని తెలియజేశారు. జెకోస్లావేకియా చర్మ సంస్థ అధ్యక్షుడు మేస్సర్ బూకా ఆ గోష్ఠిలో ప్రసంగించారు.

భారతదేశంలోని చర్మ ఉత్పత్తిదారులతో సహకరించడానికి, ఉభయ దేశాలమధ్య సాంకేతిక నిపుణులను మార్పిడి చేసుకోడానికి

(మిగతా 2వ పేజీలో)

హరిజన యువకుని సజీవ దహనం

కృష్ణాజిల్లా కంచికచర్లలో ఘోరదురంతం

[విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి]

కంచికచర్ల, ఫిబ్రవరి 27

కృష్ణాజిల్లా కంచికచర్ల గ్రామంలో ఫిబ్రవరి 24 వ తేదీన కొందరు వ్యక్తులు ఒక హరిజన యువకుని బంధించి వంటిపై కిరోసిన్ పోసి నిప్పంటించి పూర్తిగా కాల్చివేశారు. మరణావస్థలోనున్న ఆయువకుని కంచికచర్ల పోలీసులు నందిగామ గవర్నమెంటు ఆస్పత్రిలో చేర్చించారు.

యువకుని పరిస్థితి విషమించినందున ఆస్పత్రి అధికారులు విజయవాడకు పంపినారు. 26 వ తేదీన విజయవాడ ప్రభుత్వ

సైగాన్ పోరాటం:

వెస్ట్‌మోర్‌లాండ్ కార్యాలయంపై వీత్మిన్ పిరంగి కాల్పులు

సైగాన్‌లో పలుప్రాంతాల్లో అగ్నిజ్వాలలు: యుద్ధరంగ వార్తలపై అధికారుల సెన్సార్

సైగాన్, ఫిబ్రవరి 27

వీత్మిన్ విముక్తియోధులు యీరోజు మరోసారి సైగాన్ రాజధానిలోని పలుప్రాంతాలపైనా, దక్షిణ వియత్నాంలోని అమెరికా బలగాల సర్వసైన్యాధిపతి వెస్టుమోర్‌లాండ్ కార్యాలయం వున్నదానహుట్ విమానస్థావరంమీదా పెద్ద పెట్టునపిరంగులతోనూ, రాకెట్లతోనూ దాడిచేశారు.

ఈ దాడులతో సైగాన్ నగరం దద్దరిల్లిపోయింది. అనేకభాగాల్లో మంటలు లేచాయి. వెస్ట్ మోర్లాండ్ సైనిక కార్యాలయం మీద స్వయంగా వీత్మిన్‌లు నాలుగు గంటల వ్యవధిలో రెండుసార్లుయీరాకెట్ దాడులు జరిపారు.

వివిధ రంగాలలోవీత్మిన్ దాడుల గురించి వెలువడే వార్తలపై అమెరికన్ అధికారులు ఆంక్షలు విధించిన కారణంగా సైగాన్ తదితర ప్రాంతాల సమాచారం ఏమీ బయటకు తెలియరావటంలేదు.

సైగాన్ నగర సైనిక గవర్నర్ భవనం మీదికూడా వీత్మిన్‌లు యీరోజుతెల్లవారుజామున కాల్పులు జరిపి కొందరు సైగాన్ సైనికులను నష్టపరిచారు.

సైగాన్‌కు సమీపాత్తర దిశగా 400 మైళ్ళదూరంలోగల ఒక అమెరికా సైనిక స్థావరంపై వీత్మిన్‌లు నిన్న భీకరమైన దాడిజరిపి 20 మందిని చంపివేసి పలువురిని గాయపరిచారు. మరో 65 మందిని తీవ్రంగా గాయపరచారు.

అమెరికా యుద్ధ విమానాలు నిన్న కూడా ఉత్తర వియత్నాం లక్ష్యాలపై హైఫాంగ్‌పై దాడి జరిపాయి. ఉదయార్థంపై బాంబులు వేశాయి

మెకాంగ్ జిల్లాలోవున్న కొన్ని అమెరికా సైనిక స్థావరాలపై నిన్న వీత్మిన్‌లు పిరంగి దాడి జరిపారు. రాజధాని 'విసిలాంగ్'పైనా, ట్రూంగ్ సమీపంలోని మోర్టార్ పిరంగులు ప్రయోగించారు.

సైనిక మండల ప్రాంతంలో అన్ని అమెరికా సైనిక స్థావరాలపైన వీత్మిన్‌లు దాడులు జరిపారు.

ఖేసాన్‌పై జరిగిన దాడిలో 3 గ్లోరు మెరైన్‌లు తదితరులు సహా 52 మంది గాయపడ్డారనీ ఒక మెరైన్ సైనికాధికారి అన్నారు

స్థావరం వెనుకవైపు గస్తీ దళాలు జరుపుతుండగా ఒక సైనిక శకటంపైవీత్మిన్‌లు కాల్పులు జరపటంతో అది వెనుకకు తిరిగి వచ్చింది. అందులోవున్న సైనికులలో నలుగురు మాత్రమే తిరిగి వచ్చారని తెలుస్తున్నది

వీత్మిన్ దాడుల వార్తలపై అమెరికా ఆంక్షలు

సైగాన్, ఫిబ్రవరి 26

వియత్నాంలోని ఖేసాన్, దానాంగ్, మొదలైన అమెరికా సైనిక స్థావరాలపై వీత్మిన్ దళాలు జరుపుతున్న దాడుల వార్తలపై అమెరికాసైనికాధికారులు ఆంక్షలు విధించారు.

సైగాన్‌నుంచి వచ్చే వార్తలప్రకారం ఈ ఆంక్ష వుందనుకోలేదో యింకా తెలియలేదు







రాష్ట్రమంతటా బ్యాంక్ ఉద్యోగుల సమ్మె సన్నాహాలు పూర్తి

విజయవాడ ఫిబ్రవరి 27

బ్యాంకుల సామాజిక అజమాయిషీ బిల్లును వ్యతిరేకిస్తూ గత 15 రోజులుగా దేశమంతటా సాగుతున్న ఉద్యోగుల ఆందోళనలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ అంతటాకూడా నిరసన ప్రదర్శనలు జరిగాయి రేపు జరుగనున్న నిరసన సమ్మెకు రాష్ట్రమంతటా సన్నాహాలు పూర్తి అయినాయి

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విజయనగరం, విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, గుంటూరు పట్టణాలలో బ్యాంకు ఉద్యోగులు బహిరంగ సభలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ అసిస్టెంట్ కార్యదర్శి శ్రీ జి. కె. మూర్తి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు స్టాఫ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. ఈశ్వరయ్య, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీ నరసయ్య తదితరులు బహిరంగ సమావేశాలలో పాల్గొని ఉపన్యసించారు.

గత 20 సంవత్సరాలుగా దేశీయ వసతులను దృష్టిలో పెట్టుకోకుండా విరివిగా విదేశాలకు అప్పులు తీసుకొని, తప్పుడు అందనాలతో, అర్థిక విధానాలను రూపొందించిన ఫలితమే నేడు దేశంలో యేర్పడ్డ ఆర్థిక మాంద్యానికి ప్రధాన కారణమని బ్యాంకు ఉద్యోగుల నాయకులు యీ బహిరంగసభలో వ్యక్తి పర్చారు.

దేశంలో యేర్పడ్డ ఆర్థిక మాంద్యం మూలంగా గుత్తదారులు, బ్యాంకర్లు, తమ మోయలిన్న భారాన్ని ఉద్యోగులు కార్మికులు పైకి నెట్టడం జరుగుతున్నదని, యిందుకు వ్యతిరేకంగా దేశం మొత్తంమీద కొనసాగుతోరాలంలో బ్యాంకు ఉద్యోగులు అగ్రభాగాన నిలబడి పోరాడాల్సిన అవసరత వుందనికూడా బ్యాంకు ఉద్యోగుల నాయకులు ఉద్ఘాటించారు.

ఇందులో భాగంగానే బ్యాంకు ఉద్యోగుల క్రెడ్ యూనియన్ హక్కులను హరించే బ్యాంకుల సామాజిక అజమాయిషీబిల్లుకు 38 (ఎ) (డి) సెక్షన్స్‌ను ఎంచి పెట్టారని యిన్నాళ్ళుగా వీరోచితంగా పోరాడి బ్యాంకు ఉద్యోగులు సాధించిన హక్కులను యీ బిల్లు హరిస్తున్నదని, యీ బిల్లును వ్యతిరేకంగా బ్యాంకు ఉద్యోగులు పోరాటానికి సమాయత్తం కావాల్సి వుందని అన్ని బహిరంగ సభల్లోనూ నాయకులు వివరించారు.

1964 లో బ్యాంకు ఉద్యోగులు సంఘటితంతో పోరాడి కొన్ని హక్కులు సంపాదించుకున్నారు. 1966 లో అటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్; ఇటు అఖిలభారత బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ బ్యాంకు యజమానులతో ఒక ఒప్పందానికి కుదురుకునటు పోరాడి జయంపొందాయి. బ్యాంకు ఉద్యోగుల క్రెడ్ యూనియన్ ఉద్యమంలో ఇది మహత్తరమైనది. బ్యాంకు ఉద్యోగుల ఐక్యతకు, సంఘటితకు కి ఇది చిహ్నం. ఉద్యోగుల ఎదిస్తితులు మరుగు పర్చిన యీ ఒడంబడిక 1968 దశకంలో అయిపోతుంది.

ఇదంతా పరిశీలించిన తర్వాత ప్రభుత్వానికి, బ్యాంకు యజమానులకు గుర్తుపెట్టి తెలియాలి: కాబట్టే వోటి యూనియన్లు బ్యాంకు ఉద్యోగుల ఉద్యమంలో యజమానుల ప్రోద్బలంతో తలెత్తాయి!

ప్రభుత్వం తెస్తున్న క్రెడ్ యూనియన్ హక్కులను హరించే బిలును, వోటి యూనియన్ల బెడదను ఎదుర్కొనేందుకు రాష్ట్ర వ్యాపితంగా బ్యాంకు ఉద్యోగులు సమాయత్తమౌతున్నట్లు, ఉద్యోగుల నాయకుల వ్యాఖ్యలలో వ్యక్తమౌతుంది.

ఫిబ్రవరి 28 న బ్యాంక్ ఉద్యోగుల నిరసన సమ్మె

స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల యూనియన్ చే ధృవీకరణ

బొంబాయి, ఫిబ్రవరి 26

పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్న బ్యాంకులపై సామాజిక అజమాయిషీ బిల్లులోని కార్మిక వ్యతిరేక, యూనియన్ వ్యతిరేక నిబంధనకు నిరసనగా ఫిబ్రవరి 28 న నిరసన సమ్మె జరపవలసిందిగా అఖిలభారత బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య చేసిన నిర్ణయాన్ని భారత స్టేట్ బ్యాంక్, సబ్సిడియరీ బ్యాంక్ ఉద్యోగుల యూనియన్ ఏకగ్రీవంగా ధృవీకరించాయి.

ఫిబ్రవరి 20 21 తేదీలలో పూనాలో జరిగిన స్టేట్ బ్యాంక్, సబ్సిడియరీ బ్యాంక్ ఉద్యోగుల యూనియన్ కార్యవర్గ సమావేశంలో పై నిర్ణయం చేశారు.

ప్లేగు వ్యాధికి 12 మంది గురి

నేపాల్ లో

బాక్‌హాంగ్, ఫిబ్రవరి 27

నేపాల్‌కు 130 మైళ్ళ దూరంలో వున్న బాక్‌హాంగ్ జిల్లాలో 12 మంది ప్రాణాలకు హాని తెచ్చిన అంటువ్యాధిని వైద్య అధికారులు ప్లేగుగా గుర్తించారు.

పరిపాలనలో గవర్నర్‌కు సలహా దార్లు

కేంద్రనాయకులతో శ్రీ గోపాలరెడ్డి చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

రాష్ట్రపతిపాలన అమలులో ఉన్నంత వరకు పరిపాలనానిర్వహణలో గవర్నర్‌కు కొద్దోగొప్పో సలహాదార్లుంటారు. ఉత్తర ప్రదేశ్ ప్రస్తుతం దోలాపెద్దగా ఉన్నందున ఈ నిర్ణయంగైకొనబడింది.

నిన్న ఇక్కడికివచ్చిన ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి శ్రీ మూర్తిని కలుసుకున్నారు. నేడు శ్రీ యాంగ్ మంత్రిని కూడా కలుసుకున్నారు రేపు రాష్ట్రపతి, ప్రధాన మంత్రిని కలుసుకుంటారు.

ఏప్రిల్‌నెల వరకు శాసనసభ సమావేశం జరిపే అవకాశలేనందువల్ల ఉత్తరప్రదేశ్ బడ్జెటు - మార్చి 31 వ తేదీనాటికల్లా పార్లమెంటు ఆమోదానికి వస్తుంది.

ఇంకా శ్రీ మూర్తితో గవర్నర్ శ్రీ గోపాలరెడ్డి ఉత్తర ప్రదేశ్ బడ్జెటుపై సమావేశమవుతున్నట్లు తెలియవచ్చింది. ఇంకా రాష్ట్ర శాసనసభకు జరిగే ఉప ఎన్నికల విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది. రాష్ట్రపతి పాలనలోనే ఉప ఎన్నికలు జరిపించాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలియవచ్చింది

అమృతసర్‌లో 26 మంది బస్సు కార్మికుల అరెస్టు

అమృతసర్, ఫిబ్రవరి 26

పంజాబు రోడ్డు రవాణా కార్మిక సంఘ అధ్యక్షుడు సహా 26 మందిని ప్రభుత్వం కర్ఫ్యూ ఉల్లంఘించి ముందుగానే అరెస్టు చేయడంతో, రోడ్డు రవాణా కార్మికులు నేడే హఠాత్తుగా సమ్మె ప్రారంభిస్తారని, అసలు సమ్మె రేపటినుండి ప్రారంభమౌతుందని రవాణా కార్మికసంఘప్రతినిధి నేడు చెప్పారు

నేడు 26 మంది బస్సురవాణా కార్మికులను ఒక్క అమృతసర్ లోనే పోలీసులు అరెస్టు చేశారు. ఇక్కడికి 6 మైళ్ళ దూరంలో వున్న యువర్‌నాలా వద్ద ఒక బస్సును నడపవద్దని, డ్రైవర్లతో పాటు నలుగురు ప్రయాణీకులు గాయపడినట్లు కార్మికుల అరెస్టువారణంగా పోలీసులు అరోపించారు.

బస్సు కార్మికుల సమ్మె దృష్ట్యా వివిధ కీలక ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు కిసాన్ క్రాంతిలో, వివిధ పారశాలలు అధికారులు మూసివేసేందుకు సమ్మె ప్రభావం యింతో ప్రజలపై పడలేదు.

పటియాలాలోని బస్సుస్టాండులోను, పంజాబ్ షావుల్లోను పోలీసుగస్తీలను కొనసాగిస్తారు. ప్రధానమైన బస్సురూట్లను పోలీసులు కాపలా కాస్తున్నారు.

ముగ్గురు గెజిటెడ్ అధికార్లకు శిక్షలు

అవినీతి ఆరోపణలపై

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26

లంచం పుచ్చుకోవడం, తప్పుడు పనులు చేయటంవంటి నేరాలకు దిగజారిన ముగ్గురు గెజిటెడ్ అధికార్లను, 13 మంది ప్రభుత్వోద్యోగులను ఈ నెలలో కేంద్ర ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఎటు నుండి శిక్షలు పడించింది

వారి నుండి 36 వేల రూపాయలు కాజేసిన సైనిక ఇంజనీరు. కొంచెంతో కలిసి 2 లక్షల47వేల రూపాయలు గల్గుతు దేనిని ఒక పూరాతన వస్తు సర్వే సహాయ సూపరింటెండెంటు కూడా ఉన్నారు.

భగత్ సింగ్ సమాధి సందర్శనకు రైల్వే ఛార్జీలలో తగ్గింపు

కలకత్తా, ఫిబ్రవరి 27

ఫిరోజ్ పూర్‌లో వున్న భారత విప్లవ యోధుడు భగత్‌సింగ్ సమాధి సందర్శించే వారికి రైల్వే ద్వారాలలో మినహాయింపు యివ్వబడుతుంది. సౌత్ యీస్ట్రన్ రైల్వే ప్రధాన సంబంధాల అధికారి ఒక ప్రకటన చేశారు మార్చి 15 వ తారీకు నుండి 31 వ తారీకువరకు యీ మినహాయింపు యివ్వబడుతుంది ఫిరోజ్ పూర్‌కు 1008కి మించకుండా ఆ ప్రదేశంలో వచ్చే వారికి మాత్రమే యీ మినహాయింపు లభిస్తుంది.

జాతీయ విపాన కేంద్రాలకు కేంద్ర సాయం నిలిపివేత

తిరువనంతపురం ఫిబ్రవరి 26

జాతీయ విపాన కేంద్రాల గుర్తింపు పూర్తి అయినందువల్ల కేంద్ర సహాయం లభించదనే విషయం ఇటీవల రాష్ట్ర వార్షిక బడ్జెట్ కేటాయింపులపై జరిగిన చర్చల్లో స్పష్టమైందని నేడు కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంబూ దివాకర్ తిరువనంతపురం సమీపంలోని ఒక వార్తా యజ్ఞ వార్షిక సమావేశంలో అన్నారు.

ఈ విపాన కేంద్రాలను కొనసాగించాలా లేక రద్దుచేయాలా అనే సమస్యపై ఇంకా నిర్ణయం జరగలేదని ఆయన అన్నారు.

ఇతోధిక కంగా అధికార వికేంద్రీకరణ జరుగాలనే అంశంపై మాట్లాడుతూ ఆయన జిల్లా పరిషత్తుల అధినంలోకి కొంత మేరకు పోలీసుఅధికారాలను తీసుకోవాలనే అంశం కొంచెకి దుచించడం లేదనీ ఇంగ్లాండు, అమెరికాలో ఈ విధానం కలదనీ ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆయన అన్నారు.

యువజనసంఘ సమావేశం పోలకంవాడులో

తాడేపల్లి, ఫిబ్రవరి 26

ఈనెల 25 వ తేదీన గుంటూరుజిల్లా పోలకంపాడు యువజనసంఘ సమావేశం శ్రీ వెంక టేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

ఇక్కడి శ్రీ కె. ఎల్. నరసింహం జాతీయతన్ అధ్యక్షతన 1961 ఏప్రిల్ నెలలో నాటక పోటీలను జరుపాలని సమావేశం నిశ్చయించింది.. యువజనసంఘ కార్యక్రమంపై శ్రీయుతులు ఎల్. తనకయ్య (మునర్వంత్ తాడేపల్లి) మాట్లాడారు.

అహమ్మదాబాద్‌లో బొగ్గు కొరత

నివారణకు పడమర రైల్వే చర్యలు

బొంబాయి, ఫిబ్రవరి 26

అహమ్మదాబాద్ నూలు మిల్లులలో ఏర్పడిన బొగ్గుకొరతను నివారించటానికి పడమర రైల్వే తగు చర్యలు తీసుకుంటున్నదని నేడిక్కడ ప్రకటించారు

రైల్వేకు చెందిన కొంత బొగ్గును ఇప్పటికే మిల్లులకు అందజేశారు. బొగ్గు గనుల నుండి నేరుగా బొగ్గు రవాణా చేయటానికి కూడా రైల్వే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు

జాతీయ సమైక్యత

ఇజ్రాయిల్ విద్యార్థుల నిరసన ప్రదర్శన

అరబ్ విద్యార్థి నాయకుడు ఖలీల్ తూమా విచారణను వ్యతిరేకిస్తూ

తెహరాన్‌లో ఫిబ్రవరి 27

అరబ్ విద్యార్థి నాయకుడు ఖలీల్ తూమాకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ ప్రభుత్వం నేడిక్కడ ప్రారంభించదలచిన విచారణకు నిరసనగా వందలాది విద్యార్థులు, ప్రొఫెసర్లు ప్రదర్శనజరిపారు

ఈ విచారణ న్యాయ విరుద్ధమనీ, నైతిక విరుద్ధమనీ వీరు కరపత్రాలు పంచారు.

అతివాద అరబ్ జాతీయతను ఎలప్పుడూ తూమావ్యతిరేకించారని విద్యార్థులు నినాదాలు చేశారు.

భద్రతా సంఘ సమావేశం వాయిదా

7 దేశాల ముసాయిదాపై చర్చ తేదీ నిర్ణయం లేనట్టి

జెనీవా, ఫిబ్రవరి 26

నిర్వాణంలో వున్న 31 మంది దక్షిణాఫ్రికా జాతీయుల విడుదలకు దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇవ్వాలన్న 7 దేశాల ప్రతిపాదన పై చర్చకు తేదీ నిర్ణయించకుండానే భద్రతాసంఘం సోమవారంనాడు వాయిదా పడింది.

పెరిక్లిష్టపర్యటన జరిపారన్న ఆరోపణలతో పీరిందపిణాఫ్రికా ప్రభుత్వం నిర్బంధంలో శిక్షను విధించింది. తీర్పునాన్ని ప్రతిపాదించిన 7 దేశాలలో భారతదేశం కూడా ఉంది.

ఈ తీర్మానం ముసాయిదా పెడక్షిణాఫ్రికా పట్ల ఎలా ఉందో మంగళవారం తిరిగి జరిగే సంఘ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తెలియజేస్తారు.

ఈ ఖైదీల విడుదలకు ఈ తీర్మానం ఎటువంటి గడువు నిర్ణయించలేదు. అయితే 14 రోజులు లోపలుగానే దానిని అమలుపరుస్తారని ఆశించటం జరిగింది.

ఈ తీర్మానం మూడుసార్లు తయారు కావటానికి ముందు అనేక రోజులు తర్జనభర్జనలు జరిగాయి

భారత్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, ఇథియోపియా, పాకిస్తాన్, సిరియా, వెనిజులా దేశాలు ఈ ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

మరింత తెలివైన సంధానాలు జరిగే విధంగా మంగళవారంనాడు కూడా చర్చ జరుగుతుంది.

ఇండోనేషియా సమాజ పేగు నిరోధక వాక్సిన్

జకార్తా, ఫిబ్రవరి 27

ఇండోనేషియాలోని మధ్యజావా రాష్ట్రానికి చెందిన ఆరోగ్యసంస్థ సుమారు 6000 డాలర్ల విలువచేయు ప్లేగు నిరోధక వాక్సిన్‌ను పంపుతోంది గత సంవత్సరం అక్టోబరు నెలనుండి అక్కడ సుమారు 100 మంది ప్రజలు ప్లేగు వ్యాధికి గురైనట్లు పోయినట్లు భావిస్తున్నామని ఇండోనేషియా ఆరోగ్యమంత్రి నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇండోనేషియా సదుత్య అభివృద్ధిపై కొంతమంది అమెరికన్ డాక్టర్ల బృందం అక్కడికి వచ్చారని.

వనరులగ్యారంటీలేని మారాణి భూములపై శిస్తు తగ్గింపుకు ప్రభుత్వ పరిశీలన

రాష్ట్ర శాసనసభలో రెవిన్యూమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 27

వనరుల గ్యారంటీలేని మారాణి భూముల విషయములో శిస్తు రేటును తగ్గించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు నేడు శాసనసభలో రెవిన్యూ వ్యయాలు ప్రవేశపెడుతూ పేర్కొన్నారు.

ఈ తరగతి క్రిందికివచ్చే వనరుల జాబితా తయారు చేయబడుతున్నదని ఆయన పూర్తికాగానే పాటి క్రింద వుండే అనుకట్టు భూములన్నింటినీ మొదట విడిచిపెట్టి శిస్తులో తగ్గుదలయిని ఇవ్వబడుతుందని ఆయన అన్నారు.

1962 - 67 లో చెల్లించిన దామాషాకంటే ప్రస్తుతం హెచ్చింపు మూలముగా అదనపు శిస్తు ఏమైనా చెల్లించవలసి వుంటుంటే అ అదనపు మొత్తాన్ని వదిలి వేసారని ప్రభుత్వ ఉత్తరువులు జారీ చేస్తున్నట్లు శ్రీ రాజు చెప్పారు.

అనావృష్టి పరిస్థితి మూలముగా ఈనందవత్సరం రాష్ట్రమంతా సుమారు 130 కోట్ల విలువగల పంటలు దెబ్బతిన్నట్లు ఆయన చెప్పారు.

ఈ అనావృష్టి ప్రాంతాల్లో శిస్తు మాఫీ యిచ్చారు. పశువులు, పశువుల దాణాకోసం బావుల త్రవ్వడానికి రోడ్లు వేయడానికి 2 కోట్ల 20 లక్షలు కేటాయించినట్లు చెప్పారు.

ఇవి కాకుండా సహాయపనులు ఇవ్వడానికి మిత్తము సుమారు 31 లక్షల మొత్తము ఇవ్వడమైనదని నిధులు మంజూరు చేయబడినవి

దానికితోడు 1967-68 లో బస్సుప్రయాణం మిగిలిపోయిన రుణాలకు కేటాయింపులతో కలిపి 47 లక్షల మొత్తము కేటాయించబడినట్లు ఆయన చెప్పారు.

ఎలూరు, గుంటూరు జిల్లాలో అనావృష్టి ప్రాంతాలలో సాగునీటి పథకాలు, ప్రాజెక్టు కాలువలు త్రవ్వడానికి కోరకు రూ 10 లక్షల మొత్తం కేటాయించబడిందని చెప్పారు.

చెరువు గర్భ సాగుకు సంబంధించిన నాణేలకు పునరుద్ధరించబడ్డాయి గర్భ భూములను కౌలుకిచ్చే విషయములో కనీసం సంవత్సరానికి ఇచ్చుటకేనా ప్రాధాన్యత యివ్వాలని ప్రభుత్వము ఆదేశించినట్లు ఆయన చెప్పారు

ఋణాలు

1963 మార్చి నెలాఖరుకు లోగా ఋణాలు చెల్లించనట్లయితే వడ్డీతో సహా చెల్లించవలసి వుంటుందని ఆయన అన్నారు.

జిల్లా పరిపాలన

పరిపాలన సమర్థవంతముగా సాగేందుకు ప్రజలకు సదుపాయముగా వుండేందుకుగాను ప్రస్తుతము వున్న చీరాల, విజయనగరము, బొబ్బిలి, పాలూరు, తాలూరు లోని కొన్నిప్రాంతాలను కలిపి విశాఖపట్నం జిల్లాలో గజపతినగరం కేంద్రముగా క్రొత్త తాలూకాను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించినదని చెప్పారు.

ఆంధ్ర తెలంగాణా ఉభయ ప్రాంతాలలోను ప్రస్తుతమున్న గ్రామోద్యోగులందరిని తమపని ఉద్యోగం చేయడానికి వీలుకొనవలసిందిగా ప్రార్థన కోరవలసి వుందని ఆయన చెప్పారు

ఏకీకృత కౌల్దారీ శాసనం

ప్రస్తుత ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు వేరువేరు కౌలాదారీ శాసనాలు వున్నందున రాష్ట్రమంతటికి ఏకీకృత ముసాయిదా బిల్లును సంబంధించి సమగ్ర పరిశీలనం మొదలెట్టినట్లు చేసిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఈ బిల్లు ఇంకా శాసనకాలేదని ఈ విషయాన్ని ప్రభుత్వం త్వరగా ఆచరిస్తుందని.

కౌల్దారీ శాసనం తుది రూపం గురించి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోవలసిందిగా కోరబడుతుందని ఆయన చెప్పారు

తెలంగాణాలో సర్వే

1923 సర్వే సరిహద్దుల చట్టం క్రింద తెలంగాణా ప్రాంతంలో సర్వే జరుపబడుతున్నది అటవీ ప్రాంతాన్ని మినహాయించి మొత్తం తెలంగాణా ప్రాంతంలో సుమారు 91, 343 71 చదరపు కిలోమీటర్ల ప్రాంతం సర్వే జరుపవలసి వుండగా 1967 డిసెంబరు ఆఖరాంతానికి 29 236 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సర్వే పనులు పూర్తి చేయబడ్డాయి.

జంటనగరాలలో సుమారు 181 30 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో సర్వే జరుపవలసివుండగా 120 66 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో సర్వే పని పూర్తి అయింది.

స్థిరీకరణ

నాగార్జునసాగర ప్రాజెక్టు క్రింద స్థిరీకరించవలసిన మొత్తం భూమి 20 54,786 ఎకరాలు. ఇందులో 18 04, 564 ఎకరాల స్థిరీకరణ అయింది. ఇంకా స్థిరకరించవలసిన భూమి కుడి కాల్వక్రింద 29 733 ఎకరాలు. ఎడమకాల్వ క్రింద 2.20,413 ఎకరాలు. పోచంపాడు ప్రాజెక్టుక్రింద 5 7 లక్షల ఎకరాలలో భూమి ఇంతవరకు 72, 109 ఎకరాల భూమి స్థిరకరించబడింది.

రాష్ట్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల నిరసన

ఢిల్లీ పాలకవర్గ చర్యలకు

హైదరాబాద్, ఫిబ్రవరి 27

శాంతియుతంగా సమ్మె కొనసాగిస్తోన్న ఢిల్లీ అధ్యాపకులపై ఢిల్లీ పాలకవర్గం అవలంబిస్తున్న అణచివేత చర్యలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి చెందిన నలుగురు ఉపాధ్యాయ ప్రతినిధులు ఒక ప్రకటనలోత్రీవంగా విమర్శించారు. ఢిల్లీ ఉపాధ్యాయుల బహిష్కార్యాచరణ సమితి డిమాండ్ చేస్తున్న న్యాయసమ్మతమైన కోర్కెలు పరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీర్మానం చేసుకోవాలని వీరు కోరారు. పై ప్రకటనపై సంతకం చేసినవారిలో శ్రీయుతులు వి. ఏ రామచారి, శ్రీరామమూర్తి, వి. విజయ రామరాజు కూర్మారెడ్డులు కలరు.

పంజాబ్

మంత్రిపై అవిశ్వాస తీర్మానం

చండీగఢ్, ఫిబ్రవరి 2

పంజాబు డిప్యూటీ మంత్రి శ్రీ సర్దార్‌సింగ్ కొహ్లీపై నేడు శాసన సభలో ప్రతిపక్షసభ్యులు కొందరు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు

తీర్మానాన్ని అనుమతించవలసిందిగా శాసనసభ అనుమతి స్పీకర్ కోరగానే 31 మంది సభ్యులు అందుకు అనుకూలంగా లేచి నుంచున్నారు.

భారత్ చర్మాల కొనుగోలు

(1 వ పేజీ తరువాయి)

అవిరళంగా భారతదేశ పర్యవరణములో జెకోస్లోవేకియాకు అవసరమైన చర్మాలను ఉత్పత్తిచేయడానికి ఏ ఇలాగ దీర్ఘకాలిక అవగాహన కుదిరిందని సేన్ చెప్పారు.

చర్మాల ఉత్పత్తిలో భారత్‌తో సహకరించే మొదటి దేశం జెకోస్లోవేకియాయే అని ఆయన అన్నారు.

భారత్‌నుండి తమ పరిశ్రమకు అవసరమైన సుమారు 20 లక్షల చర్మాలను దిగుమతి చేసుకోవానికి జెకోస్లోవేకియా నిర్ణయం తీసుకున్నట్లు మేనీ తెలియజేశారు.

భారతదేశపు మొత్తం చర్మాలధర పాకిస్తాన్‌లో కంటే 15 శాతం అధికమనీ పాకిస్తాన్ చర్మాలు భారతదేశపు చర్మాలకంటే బాగా నాణ్యమైనవనీ పెస్త్రీ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

పోలీసు జులుంపై విచారణకెడిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

1967 డిసెంబరు 18 మధ్యలకు బాధ్యులైన పోలీసువారిపై విచారణ జరిపి వసూలు నుండికొలగించాలనేసుక్షత్రియులెలంగాణలోని ఉత్తర పారాకు చెందిన రాజాసిపుకి మోహన్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు యితర ఉద్యోగుల ప్రతినిధి వర్గం ప్రధాన మంత్రికి మెమొరాండం సమర్పించారు.

ఈ సందర్భంలో అరెస్టుచేసిన విద్యార్థులను వదిలివేయవలసిందిగా ఒక విజ్ఞప్తి చేయాలని కోరారు. ఈ ప్రతినిధివర్గంలో నలుగురు కలరు.

జాంగ్ వద్దకు ఈజిప్టు ప్రతినిధి?

కైరో, ఫిబ్రవరి 26

ఐ. రా. న శాంతిదూత గవర్నర్ గారింగ్ కార్యకలాపాలను మరింత సులభం చేసేందుకుగాను యు ఎ ఆర్ ప్రభుత్వం ఒక ప్రతినిధిని సైగాన్‌లో ఉన్న ఆయనవద్దకు పంపటానికి సమ్మతించినట్లు ఒక వార్త వర్తిక నేడు వ్రాసింది.

ఈ వ్యవహారాన్ని నడపటం తనకు ఇష్టంగా ఉందనీ, తన తో వ్యవహారాలు సాంతదబ్బుకున్నవాడు ప్రధాన వస్తే బాగుంటుందనీ గారింగ్ అన్నట్లు ఒక కైరో దినపత్రికలో వార్తలు వచ్చాయి.

సైగాన్ దగ్గర వియత్నామ్ సైనిక శకటాలు

సైగాన్, ఫిబ్రవరి 27

సైగాన్‌కు పశ్చిమోత్తర దిశగా 50 మైళ్ళ దూరంలో 3 వియత్నామ్ సైనిక శకటాలు కనబడినట్లు అమెరికా సైనికాధికారులు నేడిక్కడ ప్రకటించారు. అందులో తాము ఒక దానిని పేల్చివేశామని కూడా వీరు చెప్పుకున్నారు.

కాంబోడియా సరిహద్దులకు 2 మైళ్ళ దూరంలో మ్యాతమేకాన్న ఈ ప్రదేశంలో 400 మంది వియత్నామ్‌లను ఎదుర్కొన్నామనీ, భీకర పోరాటం జరిగిన అనంతరం తాము ఒక సైనిక శకటాన్ని పేల్చివేశామనీ వీరు తెలియజేశారు.

అయితే తమ పక్షానికి ఎంత నష్టం కలిగిందో మ్యాతరాలు తెలియజేయలేదు.

సైగాన్‌లో కీలుబొమ్మ ప్రభుత్వం కంగారు

సైగాన్, ఫిబ్రవరి 26

సైగాన్‌లో కీలుబొమ్మ ప్రభుత్వం నేడు కొన్ని రక్షణ అంశాలను విడిచింది. వెంటనే వలసిందే నగరంలోకి కూరగాయలు, పూలు తీసుకు వచ్చే మోటారు వాహనాలను విడిచిపెట్టింది. కాగా రక్షణ బాధ్యతలను మరో క్రొత్త సైనికాధికారికి వప్పగించింది 3 రోజులలో ఇది రెండవ మార్పు.

పెనామా కాలువ అవరోధం తొలగింపు

పెనామాసిటీ, ఫిబ్రవరి 26

పెనామా కాలువలో నౌకారవాణాకు విఘ్నకలిగిన అవరోధం ఈ రోజు తొలగింపబడింది. ఒక జపాన్‌నౌక నిన్న ఒడ్డుమీద ఉన్న ఒక కొండకు గుద్దుకున్న పరిణామంగా ఈ అవరోధం ఏర్పడింది.

సభలు-సమావేశాలు

ఫిబ్రవరి 27 వ తేదీ సాయంత్రం 6 గంటలకు బషీర్‌బాగ్, హైదరాబాద్‌లోని న్యూ యం. ఎల్. ఎ. హాస్టల్ హాల్‌లో పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సర్వసభ్య సమావేశం జరుగుతుంది. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తండ్ర రాజేశ్వరరావు పార్టీ 8 వ మహాసభ నిర్ణయాలపై నివేదిక ఇస్తారు.

పార్టీ, సభ్యులు, సానుభూతిపరులు అందరూ హాజరుకావలసిందిగా కోరడమైనది.

• • •

నల్గొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం మార్చి 1, 2 తేదీలలో జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది. ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సంయుక్త కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ హాజరౌతారు

• • •

నల్గొండజిల్లాకా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం మార్చి 3, 4 తేదీలలో జరుగుతుంది. ఈ సమావేశానికి కూడా శ్రీ తమ్మారెడ్డి హాజరౌతారు.

• • •

రామన్నపేట తాలూకాపార్టీ విస్తృత సమావేశం మార్చి 6, 7 తేదీలలో జరుగుతుంది శ్రీ తమ్మారెడ్డి హాజరౌతారు.

విశాలాంధ్ర

1968, ఫిబ్రవరి 28 బుధవారం

జనసంఘ్ ధోరణి

జనసంఘ్ నూతన అధ్యక్షులు శ్రీ అటల్ బిహారి వాజ్‌పాయ్ ఢిల్లీ పత్రికా గోష్ఠిలో వెలిబుచ్చిన అభిప్రాయాలు, అతి ప్రమాదకరాలు. అవకాశం దొరికితే, కాంగ్రెసుతో చేతులు కలిపి అధికారాన్ని చేజిట్టాలనే అభివృద్ధి నిరోధక ధోరణి శ్రీ వాజ్‌పాయ్ మాటలలో వ్యక్తమౌతున్నది.

చిత్తశుద్ధిగల మిశ్రమ మంత్రివర్గాలను స్థాపించటానికి బదులు మైనారిటీ ప్రభుత్వాలను రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రోత్సహిస్తున్నదని శ్రీ వాజ్‌పాయ్ దుగ్ధ వెలిబుచ్చారు.

జనసంఘంతో చేతులు కలిపితే అది చిత్తశుద్ధితో కూడిన మిశ్రమ ప్రభుత్వం కాగలదు. బీహార్‌లో మండల్‌ను, బెంగాల్‌లో ఏ. సి. ఘోష్‌ను కీలుబొమ్మలుగా బలపరచటం మాత్రమే కాంగ్రెసు నాయకత్వం చేసిన పొరపాటని శ్రీ వాజ్‌పాయ్ భావం

ఆసంగతి, స్పష్టంగా చెప్పక, ఇప్పటికీ శ్రీ వాజ్‌పాయ్ డొంక తిరుగుడు మాటలు పలకటం దేనికి?

స్వతంత్రపార్టీ జనసంఘాలు రెండూ ఏకమై కాంగ్రెసులోని మితవాద వర్గాలతో కలిసి మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పరచాలని అవే స్థిరత్వానికి న్యాయపదాలని శ్రీ పాటిల్ ఏనాటినుండో ప్రచారం చేస్తున్నారు. అందుకు తొలిచర్యగా హైదరాబాద్ కాంగ్రెస్ మహాసభ, కీలుబొమ్మ ప్రభుత్వాలను స్థాపించేందుకు పూనుకున్నది బెంగాల్లో ఘోష్ మంత్రివర్గంలో చేరవలసిందిగా కాంగ్రెస్‌పార్టీకి ఆనుమతించింది.

కాగా ఈ ప్రయోగం జరిగిన కొన్ని వారాలకే, కాంగ్రెసు పార్టీ అంతర్గత కలహాలు తీవ్రరూపం ధరించి కాంగ్రెసునుండే కొంతమంది విడిపోయారు ఘోష్ మంత్రివర్గం రాజీనామా చేయక తప్పలేదు. రాష్ట్రపతి పాలన ఏర్పడకా తప్పలేదు

త్వరలో బీహార్‌లో మండల్ ప్రభుత్వానికి ఇదేగతిపట్టనున్నది.

మైనారిటీ మంత్రివర్గాలు విఫలమైనాయి గనుక, ఇక భావసామ్యం గల అభివృద్ధినిరోధక పార్టీలన్నీ చేతులు కలపాలనే పాటిల్ నినాదాన్ని శ్రీ వాజ్‌పాయ్ నేడు పునరుద్ఘాటిస్తున్నారు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ మసానీకూడా సరిగా ఇదే సమయంలో పై నినాదాన్ని ఇవ్వటం గమనార్హం.

కాగా ఈ వర్గాలన్నీ ఒక అంశాన్ని మరచిపోతున్నాయి

ఇల్లలకగానే పండుగ కాదు. గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ గుత్తాధికారాన్ని ప్రజాస్వీకం ఓడించటానికి కారణం, ఇరవయ్యేండ్ల కాంగ్రెసుపాలనతో విసిగిపోయినందువలననే. కాంగ్రెసు ప్రజా వ్యతిరేక విధానాలు అంతమై ప్రజలకు మేలుగూర్చే ప్రభుత్వాలు ఏర్పడతాయనే ఆశతోనే ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించారు తాముకూడా కాంగ్రెసుపాలనకు వ్యతిరేకులమంటూ ప్రజల ఎదుట నిలబడినందుననే కొన్నిచోట్ల జనసంఘం గణనీయంగా విజయాలు పొందింది.

కాగా ఆ పిమ్మట జనసంఘ్ నాయకత్వం ఎన్నికల వాగ్దానాలను విస్మరించి ఐక్యసంఘటన మంత్రివర్గాలలో చీలికలుపెట్టే వైఖరిని అవలంబించసాగింది

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన ఏర్పడేందుకు సైతం ఆ రాష్ట్రంలోని జనసంఘం వైఖరే ప్రధాన కారణం కనీస కార్యక్రమం అమలుకు ఒక వైపున అడ్డు తగులుతూ, మరొకవైపున చరణసింగ్ నాయకత్వాన్ని ఏమైనాసరే అంగీకరించేది లేదని జనసంఘం పేచీ పెట్టటంవల్లనే ఈ నాడు, ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయకదళ్‌లో ఏకాభిప్రాయం నశించింది. దానిని అవకాశంగా తీసుకునే కేంద్రం అక్కడ తాత్కాలికంగా రాష్ట్రపతిపాన విధించింది.

ఇపుడు జనసంఘం మరికొంత ముందుకువెళ్ళి: అఖిల భారత స్థాయిలో సైతం, కాంగ్రెసుతో చేతులు కలిపి మితవాద అభివృద్ధి నిరోధక ప్రభుత్వం ఏర్పరచాలని ఉవ్విళ్ళూరుతున్నది. అదే శ్రీవాజ్‌పాయ్ ప్రకటనలో వ్యక్తమౌతున్నది.

ఈ కుట్రలను, భారత ప్రజాస్వీకం సాగనివ్వబోదు. కాంగ్రెస్ వ్యతిరేక ప్రజాపెల్లవను అవకాశంగా తీసుకుని గెలిచి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, ప్రజాతంత్ర కార్యక్రమం అమలుకు అడ్డుతగులుతూ, ఐక్యసంఘటన ప్రభుత్వాల పతనానికి పరోక్షంగా కారణ భూతం కావటం మాత్రమేగాక, ఇపుడు బాహాటంగా కాంగ్రెస్‌తో చేతులు కలపాలని జనసంఘం నాయకత్వం చేస్తున్నయత్నానికి ప్రజలు తగు సమాధానం ఇచ్చి తీరుతారు.

ఉత్తర బెంగాల్‌లో పోలీసు కాల్పులు

ఇద్దరికి గుండ్ల దెబ్బలు

కలకత్తా, ఫిబ్రవరి 28

ఉత్తర బెంగాల్లో జల్పాయ్ గురి ప్రాంతంలో మర్డన మనుతున్న రెండు ముఠాల వారిని చెదరగొట్టే నిమిత్తం పోలీసులు 3 రౌండు తుపాకులను కాల్చారు. ఇద్దరు వ్యక్తులకు తూటా గుండ్లు తగిలినవి వారిని ఆస్పత్రిలో చేర్చారు.

మరో 17 మందికి (4 గురుపోలీసులు) రాళ్ళ దెబ్బలు తగిలాయి.

ఆ ప్రాంతంలో 144 సెక్షన్ క్రింద విసేధాజ్ఞలు విధించబడ్డాయి.

కాలేజీలో ఒక సినిమా ఎదర్శన వందర్భంలో రెండు కాలేజీ విద్యార్థులకు మధ్య పోట్లాట వారింతమైందని తెలుస్తున్నది.

ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉన్నది. ఎవరూ నిర్బంధింపబడలేదు.

సోపలిస్టు దేశాలతో వాణిజ్యాభివృద్ధి

ఆవశ్యకత

ఐ. రా. స. వాణిజ్య మహాసభలో పలువురిసూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ఐదుగురేశాలు సోషల్సు దేశంతో వాణిజ్యాన్ని అభివృద్ధి చేసుకోవటం మంచిదని ఐ. రా. స. వాణిజ్య మహాసభ 3వ కమిటీ సమావేశంలో పలువురు ప్రతినిధులు పేర్కొన్నారు.

పరస్పర వాణిజ్యాభివృద్ధికి, సోషల్సు దేశాలు, ఐదుగురేశాలు ప్రయత్నించాలని, మరా ప్రతినిధి కోరారు.

సోషల్సు దేశాలు ఐదుగు దేశాలకు ఇవ్వ వాణిజ్యం అభివృద్ధి చెందటంతోపాటు, తూర్పు - పశ్చిమ దేశాల మధ్య వాణిజ్యం కూడా పెరగాలని యుగోస్లావియా ప్రతినిధి అన్నారు.

వర్తమాన భారత ఆర్థిక వ్యవస్థలో సోవియట్ యూనియన్ పాత్ర

భారతదేశం సోవియట్ యూనియన్‌ల మధ్య స్నేహ సంబంధాలు, ఆర్థిక సహకారం అభివృద్ధి చెందడమనేది మన స్వాతంత్ర్య సముపార్జనానంతర దశాబ్దంలో అత్యంత ముఖ్యమైన సంఘటన. సోవియట్ యూనియన్ తన అనుభవాన్ని, విజ్ఞానాన్ని సాంకేతిక పద్ధతులను భారతదేశానికి అందజేసి ఉండుటకు తన సంసిద్ధతను తెలిపినందుమూలంగానే ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని, ప్రధాన పరిశ్రమలను ప్రభుత్వ యాజమాన్యం క్రిందికి తీసుకురావాలని, ప్రభుత్వం తోడ్పాటు కలిగించుకోడం ద్వారా ఆర్థిక వ్యవస్థను కట్టుబాటు చేయాలని స్పష్టమైన అభిప్రాయాలు మనకి కలిగాయి. ప్రణాళిక ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి సోవియట్ అనుభవము సాంకేతిక విజ్ఞానము మనకి ఉపయుక్తమైన, క్రియాత్మకమైన దారిని చూపుతాయి.

అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థకు సహాయపడేటందుకు సోవియట్ ప్రభుత్వం చేసే యీ మహత్తర కృషి. దారిద్ర్యానికి దోపిడీకి వ్యతిరేకంగా అది సాగించే అంతర్జాతీయ పోరాటంలో ఒక భాగమేనని మనం భావిస్తుంది. ఇతర దేశాలకి పొరబడిటం ద్వారాను, వారి సాంఘిక జీవితాన్నేగాక, సౌభ్రాతృత్వమైన జీవిత నిర్మాణానికి తోడ్పడే వాటినన్నిటినీ కూడ నాశనం చేయటం ద్వారాను 19 వ శతాబ్దంలో వలస రాజ్యాధిపతులు ప్రపంచమంతటా సాధించిన విజయం ఆ కాలంలో అభివృద్ధి చెందుతూ వచ్చిన సోషలిస్టు శక్తులకు పెద్ద సవాలు అయింది.

సోషలిజాన్ని సాధించిన మొట్టమొదటి దేశమైన సోవియట్ యూనియన్, దానిని సంకెళ్ళను త్రెంచివేసుకున్న దేశాలకు, యూరప్‌లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన వెంటనే సామ్రాజ్యవాద పెత్తనాన్ని కూలద్రోసిన దేశాలకు సహజ నాయకుడైంది. ఆ తదుపరి కొంచె కాలంలోనే అనేక దేశాలు ఒకదాని తరువాత ఒకటిగా వలస రాజ్యాధిపతుల పెత్తనం నుంచి విముక్తి పొందడానికి బ్రిటిషు దాసత్వం నుంచి విముక్తి పొందిన తొలి దేశాలలో ఒకటైన భారతదేశం యే మార్గాన్ని అనుసరించాలో నిర్ణయించు కోవలసివచ్చింది. ప్రజలకు నెహ్రూ నాయకత్వం వహించారు. మన విధాన ప్రకటనల ద్వారా సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి ఒక మార్గం నిర్ణయించబడింది.

పారిపోయే బ్రిటిషువారు కల్పించిన సమస్యలు

స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే భారత దేశం బాగా అలోచించి నిర్ణయించుకున్న దృక్పథానికి ఒక రూపం ఇవ్వడం మొదలుపెట్టేటటికి చాలా ప్రధానమైన చిక్కు సమస్యలు ఎదురయ్యాయి. దేశాన్ని విడిచిపోయే బ్రిటిషువారు భారత ఉపఖండంలో కల్పించిపోయిన అంతరంగిక సమస్యలు బాధాకరంగా తయారయ్యాయి. ఈ పరిస్థితి మన దృష్టిని మన లక్ష్యం నుంచి కొంతకాలం మరలించనేసింది. కాని త్వరలోనే నెహ్రూ ప్రభుత్వ రంగంలో సోవియట్ యూనియన్ యొక్క ఇతర సోషలిస్టు దేశాలయొక్క సహకారంతో భారీ పరిశ్రమలను నిర్మించే బృహత్ కార్యక్రమాన్ని ఆరంభించారు. భారత దేశపు విదేశాంగ విధానం శాంతి, అలీన విధానము. అన్నిదేశాలతోను మైత్రిఅనే ప్రాతిపదికపై రూపొందించబడింది. అందుచేతనే భారతదేశం ఎక్కువదేశాలతో కూడా వర్తక సంబంధాలు కలిగివుంది, అయితే అది తన ఆర్థిక సాంఘిక జీవితాన్ని తన స్వంత పద్ధతులలోనే నిర్మించుకుంటోంది. ప్రపంచ మార్కెట్లకి సంబంధించిన వ్యవహారాలవల్ల వుండే దుష్ప్రభావం ఈ ఆధునిక ప్రపంచంలో వేరు వేరు స్థాయిలకు దారితీసింది. భారత ప్రజలు సోషలిస్టు పద్ధతిని, పెట్టుబడిదారీ దోపిడీని వ్యతిరేకించడంలో నిర్మాణాత్మక దృక్పథాన్ని అవలంబించడానికి నిశ్చయించుకున్నారు. మన కార్యాచరణలో సహజంగానేవున్న ఆ దృక్పథం మనకూ కొంతమంది పశ్చిమ దేశాల మిత్రులకూ మధ్య ఒక్కొక్కప్పుడు అపోహలను కల్పించింది. కాని త్వరలోనే పరిస్థితులు స్పష్టపడతాయని, మనపైవుండే అపోహలుతొలగి

శ్రీ కె. డి. మాలవీయ

పోతాయని, అందరితోనూ మనం శాంతిని స్నేహాన్ని కోరుతున్నామనేది త్వరలోనే రుజువు అవుతుందని మన విశ్వాసం.

ప్రధాన పరిశ్రమలకు పునాదులు

సోవియట్ యూనియన్ భారతదేశపు ఆర్థిక సహకార కార్యక్రమం 1955-56 సంవత్సరంనుండి ఒక క్రమబద్ధమైన నిర్దిష్టమైన పద్ధతిలో ప్రారంభమైంది. ఈ జాతీయ పథకం మనసరించే నేను, మన సహజ సంపదల సంతృప్తికాలోని ఒక బృందంతో మాస్కో వెళ్ళాను. భారతదేశంలో తమము విశేషాలను ఇతర ఖనిజ విశేషాలను అన్వేషించడానికి సోవియట్ సాంకేతిక సహాయం పొందే అవకాశం ఎంత వుంటుంతో తెలుసుకోడానికి మేము వెళ్ళాము. ప్రభుత్వ రంగంలో నెలకొల్పదలిన భిలాయ్ ఉక్కు కర్మాగార విషయమై సంప్రదింపులు జరపడానికి శ్రీ ఎస్. ఎస్. భేరా కూడ అప్పుడు మాస్కోకు వచ్చాడు. ఉక్కు ఫ్యాక్టరీని గురించి భేరా సంప్రదింపులు జరుపుతూవున్నప్పుడు నేను సోవియట్ యూనియన్‌లోని ముఖ్యమైన తమము ఉత్పత్తి కేంద్రంబాకూను చూడడానికి వెళ్ళాను. ఈ సందర్భంలో ఇంకొక విషయం కూడా చెప్పాలి. మన దేశంలోని ప్రఖ్యాత ఎన్నవ్వజ్ఞుని గమనం కలిపెట్టి వివరాలను మనకు తెల్పినవారు సోవియట్ సాంకేతిక నిపుణులే. అందుకే ఈ విషయం చాలా మందికి తెలియదు.

ఆ విధంగా మేము 1955-56 లో భారత - సోవియట్ సహకార కార్యక్రమం క్రింద ప్రభుత్వ రంగంలో ఉక్కు, తమము, వజ్రాల పరిశ్రమలనే మూడు ప్రధాన పరిశ్రమలను నెలకొల్పడానికి ప్రాతిపదికలు చేయడంలో ప్రారంభించాము ఆ తరువాత భారత దేశం ఉక్కును, తమమును ఉత్పత్తిచేయడంలో క్రమంగాను, విజయవంతంగాను పురోగమనం సాగించుతోందనేది ప్రపంచదాదాపు అందరికీ తెలిసిన విషయమే. ఈ ప్రధాన పరిశ్రమలను గురించి సాంకేతిక సంబంధమైన, ఆర్థిక సంబంధమైన విమర్శ ఏదైనా వచ్చిందంటే అది కిట్టనివాడు చేసేది మాత్రమేనని చెప్పాలి. నిష్పక్షపాతులైన దేశభక్తులెవరూ కూడ అలాంటి విమర్శలను పాటించరు ఐదుసంవత్సరాలలోనే భారతదేశం కొత్తగా కనిపెట్టబడిన స్వంత వనరులనుండి తమమును ఉత్పత్తి చేయనారంభించింది. అంతకు పూర్వం అంతర్జాతీయ తమము గుత్త వ్యాపారులు ఆ తమము విశేషాలలో తమము లేదని అని పట్టిపోయినవని ప్రకటించారు. అదే సమయంలో రుమేనియన్ ప్రభుత్వపక్ష సహకారంతో ప్రభుత్వరంగంలో మొట్టమొదటి తమము శుద్ధి కర్మాగారం నెలకొల్పబడింది. ఆ తరువాత బరౌనీలోను, కొయినాలోనూ రెండు తమము శుద్ధి కర్మాగారాలు నెలకొల్పబడ్డాయి. భిలాయ్ ఉక్కు కర్మాగారంనుండి మొట్టమొదటి మిలియన్ టన్నుల ఉక్కు భారతదేశానికి గొప్ప విజయమనే చెప్పాలి. అది భారతదేశానికి సోవియట్ యూనియన్‌కి మధ్య ఉక్కులాంటి దృఢమైన స్నేహం అభివృద్ధిచెందడానికి తోడ్పడింది. దాని తరువాత సోవియట్ సహాయంతో ఒకటొకటిగా ఇతర పారిశ్రామిక వస్తువులు, భారీ విద్యుత్ యంత్రపరికరాలు, యాంటిబయోటిక్ పరిశ్రమ, గని త్రవ్వకపు యంత్రాల పరిశ్రమ, పెద్ద పెద్ద యంత్ర వ్యవసాయ క్షేత్రాలు విజ్ఞాన పరిశోధక వస్తువులు, విద్యా కేంద్రాలు వెలిశాయి. ఉన్నత శిక్షణ పొందడంకోసం భారతదేశం చాలామంది సాంకేతిక నిపుణులను సోవియట్ యూనియన్‌కు పంపింది భారతీయ సాంకేతిక నిపుణులకు తమ దేశంలోని పరిశ్రమలను నడుపుకోగలసామర్థ్యం వచ్చినప్పటికీ, నూతన ప్రాజెక్టుల నిర్మాణంకోసం ఇంకా ఎక్కువ సాంకేతిక విజ్ఞానాన్ని అనుభవాన్ని సంపాదించడం అవసరం

పశ్చిమ దేశాలు

భారతదేశపు అభివృద్ధి కార్యక్రమంవల్ల పశ్చిమ దేశాలవారి అభిప్రాయాలు వేరు. వర్తమాన దేశాలు ప్రధానమైన సమస్యలకోసం తమమీదనే ఆధారపడి వుండాలని భారతుడుకుండున్నాడు. కొత్తగాస్వాతంత్ర్యం పొందిన దేశాలు తమ తమ వనరులనే ఉపయోగించుకుని తమ తమ సామర్థ్యాలనే పెంపొందించేసుకుని వాటిపాళ్ళమీద అవి నిలబడటం, ప్రధానమైన ఆధునిక పరిశ్రమలను నెలకొల్పుకొని ఇతర దేశాలతో సమాన ప్రతిపత్తినిసంపాదించాలనికోరడం. పశ్చిమ దేశాలవారికి యిష్టంలేదు. కాని భారతదేశం ఆ మార్గాన్నే అవలంబించాలని నిశ్చయించుకుంది. మన సోవియట్ మిత్రుల సహాయంతో మాత్రమే అది సాధ్యమైంది.

ఈ రెండు మహత్తర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు కూడా అతిత్వరితంగా అభివృద్ధి చెందాయి. భారతదేశం తన వ్యవస్థంత్ర ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోడానికి సహాయం చేయాలనే సోవియట్ కోరికయే అందుకు కారణం. పశ్చిమ పెట్టుబడిదారీ దేశాలలాగ కాకుండా, సోవియట్ యూనియన్ తాను పన్నుచేసిన యంత్రాలకు, సాంకేతిక వివరాలకుగాను విశేషమారక ద్రవ్యాలైన డాలరు, రూబుళ్ళకు బదులు భారతదేశంలో తయారైనవస్తువులనే తీసుకోడానికి అంగీకరించింది. భారతదేశం తన స్వంత పరిశ్రమలను స్థాపించుకోడానికి, వాణిజ్యాన్ని ఎక్కువ చేసుకోడానికి ఇది అత్యంత లాభదాయకమైనది. ఈ వనరులు మార్చిడి పద్ధతి మూలంగా భారతదేశం తన జాతీయ పరిశ్రమలైన తేయాకు కాఫీ, పాదరక్షలు, చిన్న యంత్రాలు, మొదలైన వాటిని, ఇప్పుడు ఉక్కు పరిశ్రమను కూడా విస్తృతమొనర్చుకోడానికి అవకాశం ఏర్పడింది. పశ్చిమ దేశాలలాగనే సోవియట్ యూనియన్‌కూడా తాను సమకూర్చిన వనరులకు, యంత్రాలకు, ఇతర సహాయానికి విదేశీకరెన్సీలోనే చెల్లింపులని పట్టుబట్టివుంటే మనం మన అభివృద్ధి కార్యక్రమాలలోనూ, వాణిజ్యంలోనూ ఇంకా వెనుకబడే వుండేవారమనేది నిస్సందేహం. అప్పుడు, మనం క్రిందటి శతాబ్దంలోలాగనే ఇతర దేశాలకు ముడి పదార్థాలను సమకూర్చే దేశంగానే వుండి మన ఆర్థిక జీవితాన్ని ఆ ముడిపదార్థాలను కొనే దేశాలతో ముడి పెట్టుకుని కూర్చోవలసివుండేదేమో!

కాలం గడిచిన కొద్దీ కొత్త రాజకీయ ఆర్థిక సమస్యలు ఎదురౌతున్నాయి. మన మార్గంలో ఎన్ని విఘ్నాలు ఎన్ని అవరోధాలు వచ్చినప్పటికీ భారత, సోవియట్ దేశాలు రెండూ తమ స్నేహాన్ని ఆర్థిక సహకారాన్ని కొనసాగించడానికే నిశ్చయించుకున్నాయి దేశ రక్షణ విషయంలో సోవియట్ యూనియన్‌నుండి వచ్చిన సమస్యాపరిష్కారాన్ని నిర్మాణాత్మకమైన సహాయం భారతదేశానికి వ్యక్తిగతమైన ఆధారపడే లక్షణాన్ని ఇనుమడింపజేసింది. ఇది అత్యంత సార్థకమైన సహకారం, ఎందుచేతనంటే అది ప్రపంచ శాంతికి, పరస్పర సహకారానికి తోడ్పడుతుంది అలాంటి సహకారణం త్వరలోనే మన ఆర్థిక కార్యక్రమాలకు అవసరమైన అవకాశాలను కలుగజేస్తుంది. నేను ఏ సందేహాలు అనుమానాలు వున్నప్పటికీ ప్రతి రంగంలోనూ వ్యక్తిని బలపరచుకోడానికి భారతదేశం చేసే కృషి మరింత ఎక్కువ వనరుగా హామీకు అన్న వర్తమాన అమెరికా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలోనూ వస్తువులకు కొరతకి దారితీసుంది. మన దృష్టిలో స్నేహము, సహకారము అనే మూర్తి అన్యాయాన్ని తెరవడానికి అవకాశం కలుగజేసేందుకు సోవియట్ యూనియన్‌కు భారతదేశం ఎంతో ఋణపడివుంది

ఉయ్యూరులో అగ్నిమాపక కేంద్రం నిర్మాణావశ్యకత

అయ్యా,

కృష్ణాజిల్లా ఉయ్యూరులో ఇంతవరకూ అగ్నిమాపక కేంద్రం నెలకొల్పక పోవుట దారా కోడనీయం. ఉయ్యూరు సుమారు 50 గ్రామాలకు కూడలి ఇప్పుడ వందదారమిల్లు వుండుటవలన చెరకు తోటలు ఎక్కువగా వుండును. చెరకు ఎండుఆకువలన ఎక్కువగా ప్రమాదములు జరుగుచుండును. ఈ చుట్టుపట్ల గ్రామవాసులు ఇటీవల అనేక అగ్నిప్రమాదములకు గురిఅయి విపరీతముగా నష్టపోయిరి. ఏదైన అగ్నిప్రమాదము సంభవిస్తే విజయవాడ 20 మైళ్ళు గుడివాడ 17 మైళ్ళనుండి ఫైర్ ఇంజన్లు రావలసియున్నవి అని పత్రికలలో వున్న ఇక్కడ జరుగవలసిన పని జరిగిపోవుచున్నది. వాటివల్ల ఉపయోగం వుండుటలేదు. కాన ప్రభుత్వంవారు. గమనించి ఉయ్యూరులో అగ్నిమాపక కేంద్రం నెలకొల్పి చుట్టుపట్ల గ్రామాలవార్లకు ఉపయోగపడుచున్నవి. తక్షణం అగ్నిమాపక కేంద్రం నెలకొల్పుటకు వీలులేని పరిస్థితులలో కలవము. ఈ పేపరిట నెలలు అయినా నెలకొల్పి అగ్నిప్రమాదములను నిరోధించెడ కలవి కోడుచున్నాను.

ఇట్లు

పులి శ్రీ రంగారావు

హిందీ ప్రేమి మండలి ప్రెసిడెంటు

మండాడ

కొండపల్లి కోట వద్ద బాటుల ఆవశ్యకత

అయ్యా,

విజయవాడకు పశ్చిమమున 12 మైళ్ళ దూరములోగల కొండపల్లి కొండపైగల రెడ్డి రాజుల కోటను గురించి ఆంధ్రదేశములో ఎరుగనివారుండరు. శిలావస్థలో ఉన్న యీచారిత్రాత్మక ప్రదేశమును దర్శించుటకు అనేక ప్రాంతాలనుండి ప్రజలు విద్యార్థులు వచ్చుచున్నారు. ఈదుర్గమును దర్శించుటకు వచ్చిన యాత్రికులలో కొద్దిమంది మాత్రమే ఈ దుర్గమును పూర్తిగా చూడగలుగుచున్నారు. వచ్చిన యాత్రికులలో పెక్కుమంది మొదటి మిల్లావరకువచ్చి ఆగిపోవుచున్నారు దీనికి కారణం తదుపరి కొండపైకి పోవుటకు దారి సరిగా లేకపోవుట వలనే.

ఇటీవల మా కాలేజి విద్యార్థులము అందరము కలసి కొండపల్లి కిల్లాను చూచుటకు వెళ్ళినాము. మాలో చాలామంది మొదట కొంత ఎక్కి తదుపరి కొండలు ఎక్కుటకు తెలియక అక్కడనే ఆగిపోయినారు. కొద్దిసేపటిమీమాంత్రం ధైర్యముచేసి కొండలు ఎక్కినాము. సరళ దిగినప్పుడుకు వచ్చిన దారి మరచి పోవుటవలన దారి కనిపించలేదు. దారిని కనుగొనుటకు ఎంతో కష్టపడవలసివచ్చినది. ఎవరో యాత్రికులు దారితప్పుచూ వీరు నున్నముతో దానిను గుర్తుగా పెట్టిరి. అవసరము తెగిపోయినది. వాటివలనే యమునోత్తమిగిరిన మిత్రులు కలుసుకొనగలిగితిమి మాతోవచ్చిన మిగిలిన మిత్రులు దుర్గమును పూర్తిగా చూడలేకపోయినామనుకూడా అని నిరాశతో వెనుదిరిగివచ్చినాము. ఈ విధముగా ఎంతోమందియాత్రికులు దుర్గమును కొంతభాగము మాత్రమేచూడగలుగుచున్నారు. మిగిలినభాగమును చూడలేనందుకు నిరాశచెందుచున్నారు. ఈ నిరాశకు కారణము కొండపైకి ఎక్కుటకు దారులు సరిగా లేకపోవుటవలన.

ఇప్పటికైనా ప్రభుత్వమువారు ఇటీవలూరాక ను పవిత్ర ప్రదేశమును దర్శించుటకు వచ్చిన యాత్రికులకు సౌకర్యములు గల్గించుట దారా అవసరము గుర్తించి వైకి వెళ్ళుటకు దారులు వేయవలెను. పై పొర మెట్లు కలిగించు వరకు పక్షతము పైకి వెళ్ళుటకు పొడవున ప్రతిగజము గమనానికు రంగులో దారిపు గుర్తులు వేయవలెను. ప్రస్తుతము ఈ చిన్న పని చేసిన యెడల ఎక్కువమంది ప్రయాణీకులు పూర్తిగా దుర్గమును చూడవలెనను ఉత్సాహంతో కొండపైకి ఎక్కుటకు ప్రయత్నించుదురు. వెంటనే ప్రభుత్వంవారు యాత్రికులకు ఈ సౌకర్యములు కలిగించవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు,

ఎ. సుదర్శన్ చంద్రబోసురెడ్డి,

ప్రొఫెసరు, గుంటూరుజిల్లా.

తిరువూరు హైస్కూలు స్పెక్టరు ఆఫీసు ముందు మలమూత్ర విసర్జనలు- అధికారుల నిర్లక్ష్యము

అయ్యా,

కృష్ణాజిల్లా తిరువూరు గ్రామపంచాయితీలో ప్రభుత్వ ఆర్. టి. సి. బస్సు స్టాండ్‌వద్ద వున్న హైస్కూలు స్పెక్టరు ఆఫీసు ముందు జనం మలమూత్ర విసర్జనచేయుటం చాలాకాలంగా వుంటూవుంది. అంతేగాక అతడు మెయిన్ రోడ్డువద్ద వున్న "విశాలాంధ్రపబ్లిషింగ్" వారి బడివైపున వున్న చిన్నచీటిలో జనం ఎక్కువగా మూత్రవిసర్జన చేయటం మూలాన ఆ చీటి అంతయూ దుర్వాసన కొట్టుచున్నది. అదేవిధంగా ఒకగోడపై "మలమూత్రములు విసర్జించువారు కిక్కిపడుదురు" అని నోటీసు కొట్టుకున్న విన్నది. అటు పోలీసువారుకూడా మలమూత్ర విసర్జన చేయుట చాల ఆశ్చర్యకరముగా నున్నది.

అతడు పనిచేసుకుంటయూ జనం క్రిక్కిరిసియుండును. అతడి మూత్ర విసర్జనం వలన జంటాన్యాయము ప్రజలకు చాల అవకాశమున్నది. అంతేగాక ఆప్రాంతంలో ఎవరూ మండుటం దర్శనంలేదు. ఈ విషయంలో హైస్కూలు స్పెక్టరుగాని, పంచాయితీ వారుగాని తగు చర్యలు తీసుకొనకపోవటం చాల విచారకరమైన విషయం.

అందుకే తగు చర్యలయందు పై అధికారులు సత్వరమే ఆప్రాంతంలో జరుగు మలమూత్ర మూత్ర విసర్జనలు నిషేధించి, మందుగా దర్శించి తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వమును కోరుచున్నాను

ఇట్లు

పనకారంగయ్య,

తిరువూరు, కృష్ణాజిల్లా

పోర్చుగల్‌లో గుడ్డివాళ్ళు

సైతం సైన్యంలోకి సమీకరణ

అంగోలా, మొజాంబిక్, పోర్చుగీసు గినీలో విముక్తి పోరాటాల అణచివేతకు బురతకీచుల పాట్లు

విన్నా, ఫిబ్రవరి 23

పోర్చుగల్ పాలన జరుగుతున్న దేశంలో కంటి, చెవిటి, చవకకు గుడ్డివారిని సైతం నిర్బంధంగా చేర్చుకోవాలని ప్రస్తుతం ఆమోదించి నిన్న నూతన సైనికచట్టం పేర్కొంటున్నది.

ప్రస్తుతం జాతీయ విముక్తి గెరిల్లాలు పోర్చుగల్‌కు మూడు వైపులనుండి చుట్టుముట్టి విముక్తి పోరాటం సాగిస్తున్న దృష్ట్యా ఈ పోరాటాన్ని ఎదుర్కొనడానికి అందిన వారినల్లా సైన్యంలోకి బలవంతాన చేర్చాలని పోర్చుగల్ ప్రయత్నం జరిస్తున్నది. అంగోలా మొజాంబిక్, పోర్చుగీసు గినీలో విముక్తి పోరాటాలు పరిణతం అయి నూతన సైనిక చట్టం ప్రకటించబడింది.

ప్రస్తుతం జాతీయ విముక్తి గెరిల్లాలు పోర్చుగల్‌కు మూడు వైపులనుండి చుట్టుముట్టి విముక్తి పోరాటం సాగిస్తున్న దృష్ట్యా ఈ పోరాటాన్ని ఎదుర్కొనడానికి అందిన వారినల్లా సైన్యంలోకి బలవంతాన చేర్చాలని పోర్చుగల్ ప్రయత్నం జరిస్తున్నది. అంగోలా మొజాంబిక్, పోర్చుగీసు గినీలో విముక్తి పోరాటాలు పరిణతం అయి నూతన సైనిక చట్టం ప్రకటించబడింది.

ప్రస్తుతం వారంటీలు రిక్రూట్ చేస్తారు. 90 లక్షల మంది జనాభా కలిగిన ఈ చిన్న దేశంలో ఇప్పటికే సైమారు ప్రదేశాల్లో గెరిల్లాలతో ఒకటిన్నర 30 వేలమంది సైనికులు పోరాడుతున్నారు.

ఇంకా ఆనవంగా సైనిక బలగాలను యుద్ధరంగంలోకి పంపేటట్లు వీలుగా పోరాటేతర రంగాలకు చెందిన సైనిక నర్సులు సహాయకులను ఉపయోగించాలని సైనికులు వారిస్థానాలను భర్తీచేయగా 21 సంవత్సరాల కన్నా యుద్ధరంగంలో వుండాలని ఈ నూతన సైనిక చట్టం నిర్దేశిస్తున్నది.

విదేశీ వర్తకంలో భారతదేశపు 'దీర్ఘలంఘనం'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

విదేశీవర్తకంలో భారతదేశం 67వ సంవత్సరం 'దీర్ఘలంఘనం' చేసినట్లుగా చెప్పబడుతున్నది 1966 కంటె 67 వ సంవత్సరంలో భారతదేశం రు 210.24 కోట్ల మేరకు అధికంగా ఆదాయం సంపాదించింది.

1966 లో ఎగుమతులు రు. 991.31 కోట్ల మేరకు జరగగా, 1967 లో ఎగుమతులు రు. 1210.64 కోట్ల రూపాయలు మేరకు జరిగాయి. అంటే మొత్తంపై ఈ ఎగుమతులు 66 శాతం కంటె అధికమన్నమాట మామూలు వారిగా చూస్తే గత సంవత్సరంలో జనవరి - మార్చి, జూలై సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు మాసాల్లో ఎక్కువ ఎగుమతులు జరిగాయి. ఈ మాసాల్లో వెయ్యికోట్ల రూపాయల విలువకు పైగా సరకులు ఎగుమతి అయ్యాయి.

కాంగ్రెసేతర నాయకుల సదస్సు

విరమణ?

తిరువనంతపురం, ఫిబ్రవరి 25

కాంగ్రెసేతర పార్టీల నాయకులతో జరుగవలసిన ప్రజాస్వామ్య రక్షణ సదస్సు ఇప్పట్లో జరిగే సూచన కనిపించడంలేదు.

గతకొంత కాలంక్రితం సదస్సు జరిగి పరిణామాలన్నిస్వీకారం ఫిబ్రవరి 24 25 తేదీలలో ఈ సదస్సు జరగాలన్న ఎత్తుకం నెరవేరేటట్టు కేరళముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్ నంబూద్రిపాడ్ నేటి ఉదయం ఢిల్లీనుండి తిరిగివచ

రేడియో

గురువారం ఫిబ్రవరి 29
శక 1889 ఫాల్గుణ 10

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. భక్తి గీతం. ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని. నారాయణ తీర్థుల తరంగములు: 6.40 ఆం. వా: 6.45 యోగ వ్యాయామోపాధ్యాయులు: 6.50 ఇళాదు ధరలు: 6.55 వినాయక సంగీతం: 7.00 తె. వా: 7.15 త్యాగరాజ కీర్తనలు. 7.30 సంగీత కథనం. సీనియర్లకు: 7.45 'జనహారి' వాణి: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి.

11.45 మాధ్యమిక పాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 ఎమ్. వి. రమణమూర్తి - గాత్రం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ మూదన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 గ్రామలక్ష్మి - వ్యవసాయ పాఠాలు: 6.30 చిత్తరంజని. ఎల్. నంగీతం: 7.00 తె. వా: 7.15 సంగీతం: 7.30 ఆకాశవాణి - కొటవ్వ కొంచు రూపకం: 7.45 హై. కిలే: 8.30 రేడియో న్యూస్ రీల్: 8.40 గానమధుర: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లి నుండి రిలే: 9.30 ముద్రా రాక్షసం - సంస్కృత నాటక నుండి కొన్ని మట్టాలు: 10.00 అఖిల భారత రూపకార్యక్రమం - 'రత్న గర్భ' - భారత దేశ ఖనిజ సంపదను గూర్చిన రూపకం: 10.30 ఆం. వా: 10.35 జనగణమన - ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.30 వందేమాతరం. మంగళ ధ్వని. కార్యక్రమవివరణ: 6.40 ఆం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా. 7.15 వి. కిలే: 7.30 వి. కిలే: 7.45 సూక్తి ముక్తావళి: 7.50 ఇళాదు ధరలు: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

11.45 వి. కిలే: 12 05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 ఎన్. వెంకట్రామన్ - గాత్రం. 1.30 ఆం. వా: 1.40 చిత్ర సీమ: 1.50 తె: వా: 2.00 వాతావరణ మూదన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రా. వా. ఉర్దూ (హైదరాబాద్ - కడపటి మాత్రమే): 6.25 ముఖ్యప్రకటనలు: 6.30 గ్రామలక్ష్మి: పిల్లల పోషణ - తగుశ్రద్ధ డాక్టర్‌గారి సలహాలు: 7.00 తె. వా: 7.15 వెలుగుబాటు: 7.30 చిత్రసీమ: 7.45 రాగం, తానం, పల్లవి: పోతి శ్రీరామశర్మ - గాత్రం, మారెళ్ళ కేశవరావు - వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణన్ - మృదంగం: 8.00 రేడియో న్యూస్‌రీల్: 8.40 లలిత సంగీతం: 8.50 ఈరోజు పార్లమెంటులో: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లి నుండి రిలే: 9.30 వి. కిలే: 10.00 వి. కిలే: 10.30 ఆం. వా: 10.35 హిం. వా: 10.40 వాతావరణ మూదన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోసైకిళ్లు)

పాట 5.55 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రం.

పాట 5.55 నుండి రా: 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసైకిళ్లు)

పాట 5.55 నుండి రా: 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

233 మీ (1060 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం: 2.00 షేక్ దావూద్ - తబ్లా. 2.10 ఉ. వా: 2.20 షేక్ దావూద్ - తబ్లా: 2.30 ప్రాథమిక పాఠశాలలకు (ఉర్దూ): 3.00 సుగమ సంగీత: 3.00 సమాప్తి.

రాత్రి: 8.00 సమరంగం (హిందీ): 8.15 భక్తిపటేసే: 8.45 సంగీత రసధార: 9.00 మేజర్, గీత్: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోసైకిళ్లు)

ఉదయం: 3.57 వందేమాతరం, మంగళ ధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీత సంధి: 7.30 ఎమ్. డి. రామనాథన్ - గాత్రం. ఆర్. కె. వెంకట్రామశాస్త్రి - వయొలిన్, కోయంబత్తూరు ఎన్. రామస్వామి - మృదంగం: 8.00 ఆం. వా. 8.15 సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసైకిళ్లు)

పాట 5.30 నుండి 6 05 వరకు

60.98 మీటర్లపై గూడా

సాయంత్రము: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 ఆం. వా: 6 05 ప్రాంతీయ వెయిదిగీత: 6.30 మహిళా మండలి - స్త్రీల కార్యక్రమం: 7.00 తె. వా: 7.15 ఆంధ్ర: 7.30 చిత్రగానం: 8.30 రేడియో న్యూస్ రీల్: 8.45 విరాసు సంగీతము: 8.50 ఈ రోజు పార్లమెంటులో: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లి నుండి రిలే: 9.30 వి ఎస్. వేదగిరి - వయొలిన్: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

కేంద్రం ఆమోదించిన తాత్కాలిక భృతి అమలుకై మోటారు కార్మికుల పోరాటం:

నెల్లూరుజిల్లా మోటారు లేబర్ యూనియన్ నాయకుల పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, ఫిబ్రవరి 24

కేంద్ర ప్రభుత్వం మోటారు కార్మికులకు తాత్కాలికభృతి అమలుజరుపుటకు చేసిన నిర్ణయాన్ని ఆచరణయుక్తం గావించుకొనుటకు నెల్లూరుజిల్లాలోని మోటారు కార్మికు లందరూ సమైక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతేని వుందని, జిల్లా సంఘాన్ని సంఘటిత పర్చాల్సి వుందని, జిల్లా మోటారు లేబర్ యూనియన్ నాయకులు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఈ సంయుక్త ప్రకటనలో సంతకాలుచేసిన వారిలో, జిల్లా యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ అనంతరాయయ్య, అధ్యక్షులు శ్రీ టి. రామన్న, ఉపాధ్యక్షులు, కోశాధికారులు మహమ్మద్ యూనస్ ఎ. ఎ. సుబ్బారావు, ప్రధానకార్యదర్శి, శ్రీ పి. రామకోటయ్య, సహాయకార్యదర్శులు శ్రీయుతులు షేక్ ఖాదర్‌బాషా, యం. రామచంద్రయ్య, కోశాధికారి శ్రీ రాత్నోజీ గారు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం 17 నెలల క్రితం మన దేశంలోని మోటారు ట్రాన్స్‌పోర్టు కార్మికుల కేతనాలు, సర్దుబాటు, పరిశీలించి, తగు నిర్ణయాలు చేయుటకు కేంద్ర వేజ్‌బోర్డును నియమించింది. ఈ కేంద్ర వేజ్‌బోర్డువారు దేశంలో కొన్ని ప్రాంతాలు తిరిగి సంతృప్తి వివరం సేకరించారు. పూర్తి వివరాలు సేకరించి తగు అంతిమ నిర్ణయాలు చేయుటకు కనీసం ఇంకొక ఒకటి, రెండు సంవత్సరాలయినా పట్టుతుందట. అందువల్ల తగు అంతిమ నిర్ణయం వచ్చేవరకు మోటారు కార్మికులకు కొంత తాత్కాలిక భృతి యివ్వడం ఆవశ్యకమని ఆ వేజ్‌బోర్డువారు ఏకగ్రీవంగా నిర్ణయించి సిఫార్సు అయితే ఆ తాత్కాలిక భృతి యివ్వబడుతూ వుండాలి అనే విషయంలో మన కార్మిక సంఘ ప్రతినిధి శ్రీ కె. యం. సుందరం (ఎ. ఐ. టి. యు. సి.) అభిప్రాయాన్ని భారతు చేయకుండా మెకానిక్ సత్యులు ఒక నిర్ణయం చేశారు. ఈమెకానిక్ సత్యులు చేసిన నిర్ణయం ప్రకారం కార్మికులకి యిచ్చే దినభత్యాలూ జీతంలో కలిపి లెక్కచేసినందువల్ల చాలమంది కార్మికులకు నష్టం జరిగింది. కార్మికులను అన్ని తరగతులుగా విభజించుటలో కూడా అంత సమంజసంగా జరిగింది. ఈ తాత్కాలిక భృతి యివ్వటి మంచి యివ్వాలి. అను విషయంలో కూడ కార్మికులకు అన్యాయం జరిగింది. మన ఎ.ఐ.టి.యు.సి. ప్రతినిధి తనఅభిప్రాయాలని తెలియజేస్తూ మెకానిక్ సత్యులు తమ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. కేంద్రప్రభుత్వం వాస్తవపరిస్థితులను దృష్టిలోకి తీసుకోకుండా మెకానిక్ సత్యులు ఎంపించిన సిఫార్సులనే ఆమోదించింది. దేశంలోవున్న మోటారు యజమానులు అందరు యిక యే మాత్రం ఆలస్యం చేయకుండా పై తాత్కాలిక భృతి యివ్వాలని కేంద్ర ప్రభుత్వం 18.1.1968న తన డబ్ల్యు. పి. - 14 (2) 67 నెంబరు పుత్రువ్యుద్వారా ఆర్డరు జారీ చేసింది. పై ఆర్డరు ద్వారా మోటారు కార్మికులకు యీ క్రింది తాత్కాలిక భృతి లభిస్తుంది.

క్లీనర్లు, హెల్పర్లు, హాచ్‌మెన్‌లు, పుజ్జార్‌లు

వీరంతా నైపుణ్యం లేని కార్మికులు అని పిల్చింది, ఈతరగతి కార్మికులు నెలకు నూరు రూపాయలుగాని, అంతకు తక్కువగాని జీతంపొందుతూంటే వీరికి నెలకు రు. 25/- చొ తాత్కాలిక భృతి యివ్వాలి.

కొంత నైపుణ్యం కల్గిన కార్మికులు

నెలకు రు 120/- కు కంటె తక్కువ జీతంగలవారు కండక్టర్లు, అసిస్టెంటు పిట్టర్లు, అసిస్టెంటు ఎలక్ట్రీషియన్లు, అసిస్టెంటు కార్పెంటర్లు, అసిస్టెంటు వెల్డర్లు, అసిస్టెంటు టర్నర్లు, అసిస్టెంటు పెయింటర్లు వగైరాలు జనరల్ కర్కున్, సైప్లిస్టు, చెకింగు యిన్‌స్పెక్టర్లు, లారీక్లర్కులు, బుకింగ్‌క్లర్కులు, డెలివరీ క్లర్కులు ఈ తరగతి కార్మికులకు నెలకు రు. 12.50 యివ్వాలి.

నైపుణ్యం కలిగిన కార్మికులు

నెలకు రు 135/- కంటే తక్కువ జీతంగలవారు మెకానిక్కులు ఎలక్ట్రీషియన్లు, బ్లాక్‌స్మిత్‌లు, కార్పెంటర్లు, వెల్డర్లు, టర్నర్లు, పెయింటర్లు, వైర్‌మన్ వగైరాలు సీనియర్లకు, చెకింగుమాస్టర్ యిన్‌స్పెక్టర్లు, అసిస్టెంటుమెకానిక్కు క్యాషియరు వీరందరికి నెలకు రు. 12.50 యివ్వాలి.

మిక్కిలి నైపుణ్యం కలిగినవారు

నెలకు రు. 150/- కంటె తక్కువ జీతం కలవారు మెకానిక్కులు వీరికి నెలకు రు. 12.50 యివ్వాలి.

ఈ తాత్కాలిక భృతి అన్ని తరగతుల కార్మికులకు 1967 జూన్ 1 తేదీ నుండి లెక్కకట్టి యివ్వాలి. వేజ్‌బోర్డువారి పూర్తి నిర్ణయమేదైనప్పటికి ఈ తాత్కాలిక భృతి యివ్వబడుతూ వుండాలి.

ఇది మన సెంట్రల్ గవర్నమెంటు అంగీకరించి అర్డరు చేసిన తాత్కాలిక భృతి వివరాలు. వాటిలో ఎన్నో లోపాలున్నా ప్రస్తుతానికి మన జిల్లాలోని మోటారు కార్మికు లందరికీ, అన్ని తరగతుల కార్మికులకు ఇవి కొంతవరకు మేలు చేకూర్చుతాయి. మనం యిని వెంటనే అమలుజరిపించుకోవలసి వున్నది. జిల్లాలోని మోటారు సర్వీసు యజమాను లందరిచేత అమలుజరిపించుకోవలసి వున్నది. మన యూనియన్ జిల్లాలోని మోటారు యజమాను లందరికి నోటీసులు జారీచేస్తున్నది. ఈ తాత్కాలిక భృతి వెంటనే అమలుజరిపించుకొనేందుకు మోటారు కార్మికు లందరు తగు ఉద్యోగ చేయాలి ఈ క్రింది సూచనలను పాటించాలి

1. వెంటనే రైల్వే ఫీడర్ రోడ్డులోని జిల్లా మోటారు లేబరు యూనియన్ ఆఫీసుకు వచ్చి మోటారు కార్మికులందరు యూనియన్‌లో మెంబర్లుగా చేరాలి.

2. మీ సర్వీసు వివరాలు మీ కిచ్చేజీతం లెక్కా మొ॥ యూనియన్ వారికి తెలియజేయాలి.

3. కార్మికుల బకయాలన్నిటి చెడగొట్టే వారి విభజన తర్కములను పాటించకుండా ఐకమత్యం పెంపొందించుకోవాలి.

4. త్వరలోనే జిల్లా వ్యాపితంగా జరగవలసిన ఐక్య కార్యాచరణకు సిద్ధంగా వుండాలి.

రైల్వే జనరల్ మేనేజరుకు విజ్ఞప్తి

విజయనగరంలో సౌకర్యాల నిమిత్తం

విజయనగరం, ఫిబ్రవరి 26

సౌత్ యీస్టర్న్ రైల్వే జనరల్ మేనేజరు విజయనగరము ఫిబ్రవరి 16 వ తేదీన విచ్చేసిన సందర్భములో విజయనగరము వాణిజ్య సుందరి ప్రతినిధులు విజయనగర రైల్వే ప్యాసెంజరు అసోసియేషన్ ప్రతినిధులు కలుసుకొని, రైల్వే ప్రయాణీకుల సౌకర్యముల నిమిత్తము యీనిగువ సూచనలు చేయగా ఎనతివత్రము యిచ్చిరి ముఖ్యముగా ప్రయాణీకులకు సౌకర్యము నిమిత్తము, విటీజంక్షను అనేను పట్టణములో ప్రత్యేకముగా నెలకొల్పుట; స్టేషనులో ప్రయాణీకుల రద్దీ కాలమందు దొంగతనములు అరికట్టుటకు అవసరపోలీసు ఏర్పాటు నుంచుట; స్టేషనులో రైలు రాకపోకలవేళలు మైయిక్కల్ ద్వారా తెలియజేయుట; ప్రస్తుతమున్న ఓవరు బ్రిడ్జిని ప్రయాణీకుల అనుకూల నిమిత్తము కండోన్మెంటు రోడ్డువరకు పొడిగించుట మొదలగు విషయములు గురించి వారితో చర్చించిరి. [వి.వి.]

కమ్యూనిస్టు పార్టీ సుండి తొలగింపు

రామన్నపేట తాలూకాలో

రామన్నపేట, ఫిబ్రవరి 24

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఇటీవల మోత్కూరులో సమావేశమైనపుడు శ్రీ నామిని లక్ష్మీనరసింహారెడ్డిని కమ్యూనిస్టు పార్టీనుండి తొలగిస్తూ తీర్మానించడమైంది.

వారి నేతృత్వమైన సుద్దాలలో శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి ఆనవరిస్తున్న ప్రజావ్యతిరేక తర్కలు, గ్రామాధికారులతో బూస్వాములతో మిలాఖత్ అయి పార్టీసభ్యులపై దాడికిపూనుకుంటున్న పద్దతులూర్చి తాలూకా కమిటీ నలుమార్లు హెచ్చరించినా అతనుతనవిధిన్ను తర్కలు మానుకోనందున యీ తర్కతీసుకో బడినదని - తాలూకాకమిటీ తనప్రకటనలో తెలియజేస్తూంది.

అంతేగాక తాలూకాకమిటీ నియమించిన కమిషన్ విచారణలో కూడా శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి 1959 లో పంచాయతీ సర్పంచ్ అయినతర్వాత తీసుకున్నలంచాలు, బూస్వాములతో కలయికలు అంశాలు కూడ బయటపడింది.

పైగా 15.6.1966 వ తేదీ జిల్లాకమ్యూనిస్టు నాయకులు, శ్రీ అనుక్ల రామచంద్రారెడ్డి, శ్రీ కె. రామచంద్రారెడ్డి విచారణకు వచ్చినపోలీసు ఇంటిపద్ద వుండకుండా తప్పుకున్నారు.

తాలూకా కమిటీ యిచ్చిన హెచ్చరికను, పాటించకుండా, పార్టీ వ్యక్తిత్వానికి విరుద్ధంగా పార్టీ వ్యతిరేక తర్కలు నిత్యం జరుపుకున్నందున తాలూకా పార్టీ బాధ్యతల నుండి, పార్టీ సాధారణ సభ్యత్వం నుండి తొలగించడమైంది.

బెంగాల్ జైల్లో ఆంధ్ర విద్యార్థి నాయకులు శ్రీ స్టాలిన్ బాబు ప్రభృతుల నిర్బంధం

విడుదలకై రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి డిమాండ్

ఏలూరు, ఫిబ్రవరి 22

కలకత్తాలో రాజకీయ ముంతు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన ఫిబ్రవరి 14 వ తేదీ హౌస్ ప్రభుత్వాన్ని రద్దుచేయాలని రాష్ట్రాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనికోరుతూ జరిగిన నిరసనోద్యమంలో ప్రదర్శనలో ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ తరుపు పార్లమెన్ను ప్రతినిధివర్గంలో అర్రెస్టుగావిన విద్యార్థులను 24 వ తేదీన కోర్టుముందు హాజరు పరుచు తారని తెలియ వచ్చింది

అర్రెస్టు అయిన శ్రీ స్టాలిన్ బాబు (ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి) ఒకరు) శ్రీ కె. వెంకట్రామయ్య (కార్యవర్గ సభ్యుడు) శ్రీ టి. మోహన్‌రావు (ఏలూరు పట్టణ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు) వీరు ప్రస్తుతం కలకత్తా ప్రెసిడెన్సీ జైలులో రిమాండులో వున్నారు.

వీరిని వెంటనే విడుదలచేయాలని, బెంగాల్లో, సుదీర్ఘంగా ఎన్నికలు జరిపి ప్రజాస్వామ్యాన్ని పునః స్థాపించాలని ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. ఎ. ఎ. యస్ వర్మ నేడొక ప్రకటన ప్రకటన ద్వారా డిమాండు జేశారు. (వి.వి.)

శ్రీ బాగు నారాయణ మృతి

రాజమండ్రి, ఫిబ్రవరి 24

స్థానిక జోకర్ ప్రెస్ ఫోర్మన్ శ్రీ బాగు నారాయణ (వయస్సు 50 సం॥) నిన్నరాత్రి 12 గంటలకు అకస్మాత్తుగా చనిపోయారు. గత నెలలోనే వీరిభార్య స్వర్గస్థురాలైనది వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. శ్రీ బాగు నారాయణ ప్రెస్ వర్కర్సు యూనియన్ కార్యక్రమాలలోను, కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాలలోను చురుగా పాల్గొనేకార్యకర్త. వీరి పరిణామ వార్త తెలియగానే పట్టణంలోని ప్రెస్ వర్కర్సు వసతి మానివేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ప్రెస్ వర్కర్సు యూనియన్ వారు మృతవీరునికి పుష్పమాల సమర్పించారు

లంగుమన్నూ వాటిని అమలు పర్చకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ కూర్చున్న వైఖరిని చూస్తే మిశ్రాకమిటీ సిఫారసులకు బూజు పట్టిందానే విశ్వాసం గూడ ఆంధ్ర రైతాంగంలో వ్యాపిస్తున్నదని శ్రీ భాస్కర రావుగారన్నారు.

ఈ దిగువవారితో కైకలూరు తాలూకా సంఘం నివారణ కమిటీ ఏర్పాటు జేయబడినది. శ్రీ దుర్గా శ్రీనివాసయ్య (కన్వీనరు) శ్రీ అట్లూరి రాధాకృష్ణమూర్తి (మెంబరు) శ్రీ రింగిన లక్ష్మీనారాయణ, శ్రీ బొండాడ రామాంజనేయులు.

తాలూకాలో ప్రస్తుతం మురుగుకాలువలు వరిగా ఎలివేయడంవల్ల రాళ్ళవాసాగు జేయుటకు వీలుగాక వరిసేయుటకు భూమి లేకుండా పోవడంవల్ల దాళవానాటిగా భూమి ఏ మేరకు ఏయే మురుగు కాలువల క్రింద మునిగిపోయాయో తెలిసేలా వర్గీకరించుటకై జిల్లా డెవలప్‌మెంటు బోర్డువారు తిరిగి తెలిసేలా కృషిచేయ వలసిన జిల్లా డెవలప్‌మెంటు అధ్యక్షులను కోరుతూ తీర్మానించారు.

మిత్రా కమిటీ రిపోర్టు అమలుకై డిమాండ్

కైకలూరు తా॥ రైతు సదస్సులో తీర్మానం

కైకలూరు, ఫిబ్రవరి 24

కైకలూరు తాలూకారైతు కార్యకర్తల సమావేశము శ్రీ దుర్గాశ్రీనివాసయ్య అధ్యక్షత ఫిబ్రవరి 22 వ తేదీ పెదగొన్నూరులో జరిగినది. సమావేశమునకుతాలూకా నలుమూలలనుండి రైతు కార్యకర్తలు వచ్చిఉత్సాహంగాపాల్గొని నంబరుమురుగుకాలువల దుస్థితిని దాళవానాటిపైన పాడైపోయిన పంటలు తాలూకా ఆర్థిక దుస్థితి మరింతయు దుడి అలివృద్ధి జరిగినదనీ పంటకాలువలను ప్రత్యేకంగా మురుగుకాలువలను అభివృద్ధిపర్చి మురుగునీరాగ గడుగజేయు పథకాన్ని ఈ సమావేశము డిమాండ్ చేసింది.

శ్రీ యామునిచిలి భాస్కరరావు తాలూకాలోని మురుగు కాలువల్నిటిని సమీకజేస్తూ రానురాను మురుగునీరు కాలువల్లో పోవుట మొదలైన దన్నారు. సారవా పంటను వదలగారైతు పాడైపోవుట వరిసాగైనా పేవనికాలంలో వర్షాలు లేని కాలంలోగూడ మురుగుకాలువలు పొంగి నాటిన పొలాలు పాడైపోగా నాటకుండా గూడా పొలాలు నీళ్ళుగా వరలిపేయు బడుచున్నవన్నారు.

ప్రతి మురుగు కాలువను పరిశీలించి ఎస్టిమేట్లు వేయించి ఏయేమేరకు ప్రభుత్వం మురుగుకాలువ త్రవ్వుటకై దానాన్ని కేటాయించగలదో ఏయేమేరకు రైతులు దనరూపంలో సహకరించగలో ఒక అవగాహన యోగ్యమైన పథకాన్ని రూపొందించి రైతులవద్దకు వచ్చి ఆ పథకం అమలు పర్చుటకై సహకారాన్ని పొందిమురుగునీరు గడుగజేయుటకు ప్రభుత్వంవారూ సహకరించగలరని తీర్మానించారు.

తాలూకాలో నేలలోగాని దెలలోగాని మిశ్రా కమిటీ సిఫారసులు అమలుపర్చకుండా కాలయాపన జేయుట ఆందోళనలో అని కోర్టు తిక్కివ్రభుత్వంజేసే ప్రచారం బూటకం మాత్రంగానే రైతులు భావిస్తున్నారన్నారు. మిశ్రా కమిటీ సిఫారసులు కేంద్ర ప్రభుత్వానికి నివేదించి నాల్గు సంవత్సరాలు కావలసి వచ్చినదనీ, ఇప్పటికీ ఆ

అమెరికాకు బ్రిటిష్ విదేశాంగమంత్రి వంత

శాంతి సంప్రతింపులకు హానోయ్ అడ్డుకొడ్తున్నదని ఆరోపణ

లండన్, ఫిబ్రవరి 27

వియత్నాం సమస్య శాంతియుత పరిష్కార సంప్రతింపులకు యీ నాటి అడ్డుపుంటున్నది ఉత్తర వియత్నామ్ ప్రభుత్వమే అని బ్రిటిష్‌విదేశాంగమంత్రి జార్జి బ్రౌన్ నిన్న కామన్స్ సభలో ఆరోపించాడు. అమెరికాపట్ల తన భక్తితత్పరతను చాటుకున్నాడు.

శాంతి సంప్రతింపులకు ఉత్తరవియత్నాం సుముఖత చూపితే, అ వెనువెంటనే సంప్రతింపులు ప్రారంభమౌతాయి. ఉత్తరవియత్నాం అమెరికాల మధ్య సంప్రతింపులు ప్రారంభించకేపేందు బ్రిటిష్ ప్రభుత్వం కృషి చేస్తున్నది అని అతడుచెప్పుకున్నాడు.

ఈ యుద్ధంవలితంగా వియత్నాంలో అక్షరాది ప్రజలు నిష్కారణంగా ఎనలేనిబాధలకు గురవుతున్నారు. మనం నిష్పాక్షికంగా వ్యవహరిస్తూ శాంతికాధనకోసం కృషి చేస్తున్నాం అని బ్రౌన్ అన్నాడు.

సోవియట్ యూనియన్ కడ్డాకోవతనం చూపుతున్న ఉత్తర వియత్నాం ఎమ్మెల్సు సమర్థించటం మానుకొని, తిరిగి జెనీవా సభ యేర్పాటు చేయడానికి ప్రయత్నించాలి అని అతడన్నాడు.

రైల్వే సరుకు రవాణా తగ్గుముఖం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

ఈ సంవత్సరం రైల్వే రవాణాలో ఏర్పడ్డ మందగింపు మూలంగా వేగన్ లోడింగ్ దెబ్బతిన్నదని ప్రస్తుతం అందుబాటులో ఉన్న లెక్కలు తెలుపుతున్నాయి.

క్రిందటేడు రవాణాతో పోలిస్తే ఈ సంవత్సరం బ్రాడ్‌గేజ్, మీటర్‌గేజ్‌లు రెండింట్లోనూ కలిపి 1 లక్ష 49 వేల వేగన్ లోడింగ్‌లు తగ్గాయి. ఉక్కు కర్మాగారాల రవాణా, ఆహార పదార్థాలు, నూనె పిత్తులు, చెరకు, మాంగనీస్ యిదివరార్థం, పొరాయి, రాయి, ఇసుము, ఉక్కు, తక్కెడ ఇతర వస్తువుల రైల్వే రవాణాలు పడిపోయాయి.

క్రిందటిసంవత్సరంతో పోలిస్తే ఈ ఏడు మొదటి 9 నెలల్లోనూ బ్రాడ్‌గేజ్‌లో 35వేగన్ లోడింగ్ తగ్గిపోయింది.

మీటర్‌గేజ్‌లో క్రిందటేడు కన్నా 1 లక్ష 14 వేల వేగన్ల లోడింగ్ తగ్గిపోయింది.

రవాణాకు తక్కువధర వ్యాపారయిదే వస్తువులు బొగ్గు, ముడిపదార్థాలు, రసాయనిక ఎరువులు, ఆహార పదార్థాలు, ఉప్పు మొదలైన వాటి రవాణా. మొత్తం రవాణాలో 71 శాతం అయిన వాటివల్ల వచ్చిన ఆదాయం మొత్తం ఆదాయంలో 49 శాతం మాత్రం.

క్రిందటేడుకన్నా ఈ సంవత్సరం రసాయనాల రవాణా మాత్రం పెరిగింది.

నిరవధిక సమ్మెకు జీవిత భీమా ఉద్యోగుల సన్నాహం

మార్చి 27 న నిరసన సమ్మె

తిరువనంతపురం, ఫిబ్రవరి 26

గుమాస్తాల స్థానే కంప్యూటర్లను నెలకొల్పాలనే జీవితభీమా కార్పొరేషన్ వైఖరికి అసమ్మతిగా దేశవ్యాపిత నిరవధిక సమ్మె పోరాటానికి కార్పొరేషన్ ఉద్యోగుల సమాయత్తం అవుతున్నారు.

ప్రాథమిక సన్నాహాలు పూర్తయినాక జూన్‌లో సమ్మె బాలెట్ జరుగుతుందని ఉద్యోగుల సంఘం సహాయ కార్యదర్శి శ్రీ మనేల్‌ముత్తా నేడు తిరువనంతపురంలో పత్రికలవారితో అన్నాడు.

ఉద్యోగుల రీజియన్ సమావేశాలలో పాల్గొనేందుకు ఆయన ప్రస్తుతం కేరళలో పర్యటిస్తున్నాడు.

నిరవధిక సమ్మెకు సన్నాహంగా మార్చి 17 వ తేదీన కార్పొరేషన్ ఉద్యోగులు దేశవ్యాపితంగా నిరసన సమ్మె జరుపుతారు.

కలకత్తాలో ఇంజనీరింగ్ కార్మిక ప్రదర్శన

రిటెంచ్‌మెంటుకు నిరసనగా మెమోరాండం సమర్పణ

కలకత్తా, ఫిబ్రవరి 26

ఇంజనీరింగ్ పరిశ్రమలో రిటెంచ్‌మెంట్లను, లే ఆఫ్‌లను, ఉద్యోగులపై పోలీసు దౌర్జన్యాలను నిరసిస్తూ నేడు 500 మందికి పైగా ఇంజనీరింగ్ ఉద్యోగులు రాష్ట్ర సచివాలయం వద్దకు ప్రదర్శనగా వెళ్ళారు.

కార్మికశాఖ కార్యదర్శికివారందజేసినఒక మెమోరాండంలో అవసరాను గుణ్యమైన ప్రాతిపదికపై ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాల చెల్లింపులని డిమాండ్ చేశారు.

ఈ ప్రదర్శనకు పశ్చిమ బెంగాల్ ఇంజనీరింగ్ కార్మికుల సంఘం అధ్యక్షత వహించింది.

మాజీ కార్మికమంత్రి శ్రీ సుబోధ్‌బెనర్జీ ఈ సదస్సుకు అధ్యక్షులు. అంతకుముందు కార్మికులు రాజానుబోత్ పబ్లిక్ స్క్వేర్ వద్ద సభ జరిపి తమ డిమాండ్లు సవరీకృతం కాకపోతే పోరాటాన్ని ఉధృతం గావించగలమని హెచ్చరించారు.

సభకు శ్రీ బెనర్జీ అధ్యక్షత వహించారు.

పంజాబ్ బస్ కార్మికుల సమ్మె ప్రారంభం

చండీగఢ్, ఫిబ్రవరి 26

6 శాతం ఎక్స్‌గ్రేషియా అడ్వాన్సుకోసం రేపటినుంచి ప్రారంభించదలచిన సమ్మెను పంజాబ్ రోడ్డు రవాణా కార్మికులు ఈ రోజు ఉదయంనుంచే ప్రారంభించారు సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం యూనియన్ కార్యకర్తల్ని అరెస్టు చేయటానికి ఉపక్రమించటంతో, ఉద్యోగులు ఈ విధంగా సమ్మెకు పూనుకున్నారు.

సమ్మె జరిగిన వాహనాలు తిరగటానికి వీలుగా కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వం దర్పణ తీసికోటంతో యిచ్చిన నోటీసుకు విరుద్ధంగా ఒకరోజు ముందుగానే ఉద్యోగులు సమ్మెకు వాలబ్దారని కార్పొరేషన్ ప్రతినిధి పత్రికలవారితో అన్నాడు.

పైర్లకు చిల్లులు పెట్టడంవంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నవారిని రాత్రి పోలీసులు అరెస్టు చేశారని ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

ప్రభుత్వం ఆత్రమ అరెస్టులద్వారా విసిరిన సవాలును యూనియన్ స్వీకరించిందని యూనియన్ ప్రతినిధి అన్నాడు.

చండీగఢ్‌నుంచి అధికారులు అతికష్టం మీద పోలీసుల సహాయంతో బయలుదేరదీసిన బస్ కొంతమేరవెళ్ళి తిరిగి దిగిపోవ చేయబడ్డాయి. చండీగఢ్‌లో మిగతాప్రాంతాలకు బస్సుల రాకపోకలు పూర్తిగా బంద్ అయినాయి.

సమ్మె పట్ల విముఖమూ, జాతీయ వ్యతిరేకమూ నింపుతూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉద్యోగుల్ని బెదిరించింది. కాంట్రాక్టు ఉద్యోగుల్ని పూర్తిగా ఉద్యోగాలనుండి తొలగించివేస్తాయని, పర్మినెంట్ ఉద్యోగుల వర్తీనుకు అంతరాయం ఏర్పడినట్లు ప్రాస్తామని కార్పొరేషన్ బెదరించింది.

తొలిపాటిగా మహారాష్ట్ర శాసనసభకు ఈ నెల 28 వ తేదీన మంత్రిలేని కారణంగా వాయిదా వేయవలసి వచ్చింది

నేపాల్ రాజు సోవియట్ పర్యటన

ఖాట్మండూ ఫిబ్రవరి 26

నేపాల్‌రాజు మహేంద్ర సోవియట్ యూనియన్‌కు ఈ సంవత్సరంలోనే ఎప్పుడో వెళ్ళగలరని అధికారయుతంగా తెలుస్తున్నది.

త్వరలో వియత్నాం యుద్ధ పరిసమాప్తి అసాధ్యం

అమెరికా సైనిక దళాల సర్వాధిపతి ప్రకటన

సైగాన్, ఫిబ్రవరి 26

దక్షిణ వియత్నాంలో పర్యటించిన అమెరికా సర్వ సైన్యాధిపతి జనరల్ వీలర్ స్వదేశానికి బయలుదేరుతూ వియత్నాం యుద్ధం ఇంతలో ముగిసే సూచనలు లేవని అన్నాడు.

నిన్న ఆయన చేసిన ఈ ప్రకటనను అమెరికా అధికారులు నెలరోజుకు విడుదల చేయలేదు.

అమెరికా రాయబారి బంకర్‌తోనూ, వియత్నాంలోని అమెరికా సైన్యాల అధిపతి వెస్టమోర్‌లాండ్‌తోనూ, వియత్నాం అధ్యక్ష ఉపాధ్యక్షులతోనూ ప్రయోజనకరమైన సంభాషణలు జరిపానని అన్నాడు.

త్రాగుడు నేరంపై లక్ష్మణ్ సింగ్ గిల్ బహిష్కరణ

శిరోమణి గుర్ద్వారా ప్రబంధక్ కమిటీ పదవి నుండి

అమృతసర్, ఫిబ్రవరి 25

పారావంటి సుత్తు వదార్థాలు సేవిస్తున్నారనే నేరంపై శ్రీ లక్ష్మణ్‌సింగ్‌గిల్‌ను శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ వదాన కార్యదర్శి స్థానంనుండి, సభ్యత్వంనుండి, తొలగిస్తూ అకమిటీ తైవక్య ఉపసంఘం ఒకటి నేడు ప్రకటించింది.

కమిటీకో ఒక సభ్యుడైన శ్రీ జోగేందర్ సింగ్ విన్యాసు ఉపసంఘం ఈ తర్జనమాన్ని తెలియజేసింది.

ఉపసంఘంలోని సభ్యులలో ఇద్దరు మాత్రం నేటి ఉపసంఘం సమావేశంలో పాల్గొన్నారని మూడవవ్యక్తి హాజరుకాలేకపోయారని సు. ఎన్. ఐ. తెలుపుతోంది.

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సమావేశం మార్చి 12న

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

రాజ్యసభ, విధాన సభలకోసం వచ్చే వార్షిక ఎన్నికలలో కాంగ్రెస్ విద్యార్థులను ఎన్నిక చేసేందుకై కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు మార్చి 12న ఇక్కడ సమావేశమౌతుంది.

ఢిల్లీలోచర్చలాందోళనలో నూతనమలుపు: సత్యాగ్రహానికి నిర్ణయం

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన సంఘీభావ ఉద్యమం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

గత 7 రోజులుగా తమ డిమాండ్ల సాధనకై సమ్మె చేస్తున్న 80 వేల మంది ఢిల్లీ ఉపాధ్యాయులు రేపటినుండి మూరులోజాలపాటు శాంతియుత సత్యాగ్రహాన్ని నిర్వహించదలిచారు. ఈ విధంగా రేపటినుండి ఈ ఉద్యమం మూడవదశను చేపట్టాలని సమ్మె చేస్తున్న ఉపాధ్యాయులు నిషేధ ఉత్తర్వులకు విరసనగా దరాల వారీగా అరెస్టవుతారు.

ఈ విషయాన్ని ఢిల్లీ ఉపాధ్యాయుల సంయుక్త సంయుక్త సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ దీపచంద్ బంధు నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

కమ్యూనిస్టుపార్టి సానుభూతి సత్యాగ్రహం

భారత కమ్యూనిస్టు పార్టీ ఢిల్లీ యూనిట్ ఉపాధ్యాయుల పోరాటానికి సంఘీభావం వ్యక్తపరిస్తూ రేపటినుండి మూడు రోజులపాటు సత్యాగ్రహంలో పాల్గొనటానికి నిర్ణయించింది. ఉద్యమాన్ని తొక్కివేయటానికి ప్రభుత్వం అధికారులు చేసిన కుయుక్తులను ఖండించింది విద్యాశాఖ అధికారులు పోలీసులు ఉపాధ్యాయులపై జరిపిన దౌర్జన్యాలను నిరసించాయి.

ఢిల్లీలో అన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులూ కూడా ఏప్రిల్ 28న నిరసనసమ్మె జరుపుతారు. స్కూలు ఉపాధ్యాయుల పోరాటానికి సానుభూతిగా ఈ నిరసన సమ్మె జరుగుతుంది.

జపాన్ పోలీసులతో విద్యార్థుల ఘర్షణ

నరిటా, (జపాన్) ఫిబ్రవరి 26

జపాన్ రాజధాని టోక్యో సమీపంలో మరో జెట్ ఎయిర్‌పోర్టును నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అసమ్మతిగా ప్రదర్శన ప్రారంభించిన వామపక్ష విద్యార్థులకు పోలీసులకు మధ్య జరిగిన తీవ్ర ఘర్షణలో 63 గురు గాయపడ్డారు.

సాయంత్రం 5 గంటలు అయ్యేసరికి 900 మంది విద్యార్థులు ప్రదర్శన ప్రారంభించారు. వారి మధ్యన మరో 700 మంది రైతులు వచ్చి కలిశారు.

విద్యార్థుల ప్రదర్శనపై కొంతమంది మితవాదులు సీసాలు విసరటంతో ఘర్షణలు ప్రారంభం అయినాయి.

సీసాలు విసరినవారిని చుట్టుముట్టడానికి విద్యార్థులు ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకొనటంతో తగాదా ప్రారంభం అయింది.

సినీనటుని సన్మాన సభపై రాళ్ళవర్షం

కొత్తగూడెంలో దుర్ఘటన

కొత్తగూడెం, ఫిబ్రవరి 26

కొత్తగూడెంలో సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు సన్మానించడానికి ఏర్పాటు చేసిన సభలోకి ప్రవేశం లభించక పోవటంతో కోపోద్రిక్తులయిన జనసమూహం విసిరిన రాళ్ళ దెబ్బలకు 50 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో 26 గురు పోలీసులు.

శ్రీ నాగేశ్వరరావు ఇటీవల పద్మశ్రీ అవార్డు లభించిన దృష్ట్యా ఈ సన్మానసభ ఏర్పాటు చేయబడింది. అరుగురు చూడటానికి, ఉదయంనుండి వేలాది ప్రజలు మార్గం వెంట వేచియున్నారు.

చివరకు ఆయనను ఒక కారులో స్థానిక హైస్కూలుకు తీసుకువచ్చారు. ఆ స్కూలులోనే సన్మానసభ ఏర్పాటయింది.

ఆ స్కూలు హాలులో 5 వేలమందికంటే ఎక్కువ మంది పట్టలేదు. కాబట్టి మరో 10 వేల మంది వైపు జనం మిగిలిపోయారు. బయటి వారు లోపలికి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో గొడవ ప్రారంభం అయింది.

బయటజనం కొంతసేపటికి రాళ్ళవర్షం కురిపించటం మొదలుపెట్టారు.

గాయపడినవారిలో జనసమితి సహాయ సభ్యుడొకడు, డిప్యూటీపోలీసు సూపరింటెండెంటు, కురిసికొండకు ప్రముఖులు ఉన్నారు.

మూడు గంటలతర్వాత పద్మపుణికించి సభకు విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రామారావు అధ్యక్షతవహించారు.

మరో రు. 80 కోట్ల పన్నుల విధింపు

బడ్జెట్ ప్రతిపాదనల్లో సంభవమని రాజధానిలో ఊహ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

1968-69 సంవత్సర బడ్జెట్‌ను పార్లమెంటు ముందుంచేటప్పుడు డిప్యూటీ ప్రధాని మొరార్జీదేశాయ్ కనీసం రు. 80 కోట్లకు తక్కువ గాకుండా అదనపు పన్నుల ప్రతిపాదన చేస్తారని తెలుస్తోంది

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు. 250 కోట్లు లోటు తేలుతున దృష్ట్యా అభివృద్ధి పథకాల వ్యయాన్ని సాధ్యమయినంత తగ్గించటం, అదనంగా పన్నులు వేయటం ఈ రెండు చర్యలకు మొరార్జీ పాల్పడవచ్చునని భావిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ వ్యయాన్ని ఎంత తగ్గించుకున్నా కనీసం రు. 80 కోట్లు మేరకు ప్రత్యక్ష, పరోక్ష పన్నులు అదనంగా వసూలు తప్పదని అధికార వర్గాల వారంటున్నారు. లోటును పూడ్చుకోవటానికి మొరార్జి ప్రధానంగా పరోక్ష పన్నులమీద ఆధారపడతారని అంటున్నారు.

1968-69 వార్షిక ప్రణాళిక వ్యయం రు 1330 కోట్లు వుండాలన్న నివేదికలు ప్రతిపాదనలను మొరార్జి తిరస్కరించి, వార్షిక ప్రణాళికావ్యయాన్ని రు 1170 కోట్లుగా నిర్ణయించాడు. ఈ మొత్తం 1967-68 ప్రణాళికా వ్యయంకంటె రు 18 కోట్లు అధికం. కేంద్ర పాలిత ప్రాంతాలకు రు 65 కోట్లు కేటాయిస్తున్నారు.

మైనర్ ఇరిగేషన్ పథకాలకు కేంద్రం యిచ్చే సాయాన్ని రు 500 కోట్లనుండి రు 610 కోట్లకు పెంచటానికి మొరార్జీ అంగీకరించారు.

7 సంవత్సరాలలో భారత్‌కు ఆహార స్వయంసమృద్ధి

శాస్త్రవేత్తల అంచనా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

1975 నాటికి భారతదేశం ప్రధాన ఆహార పదార్థాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధతను సాధించుకుంటుందని ఇక్కడి వ్యవసాయ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

1976 నాటికి వారి అంచనా ప్రకారం దేశజనాభా 63 కోట్లు అవుతుంది. వారికి 16 కోట్ల 71 లక్షల 50 వేల టన్నుల ప్రధాన ఆహార పదార్థాలు అవసరమౌతాయని అంచనా వేయబడింది.

నూతన వ్యవసాయ సాంకేతిక విధానాల ద్వారా ఒక హెక్టారులో ఏడాదికి కనీసం టన్నుల కొద్దీ 5 టన్నులను పండించవచ్చని వారి అభిప్రాయం. వీటి వనరులు పోను గల్గిన 3 కోట్ల హెక్టార్లలో ఈ రీతిన పండిస్తే అవి అవసరాలకు సరిపోతుందని వారు ఊహిస్తున్నారు. ప్రస్తుతం మొత్తం ఆహారపదార్థాల ఉత్పత్తిలో 37 శాతం మాత్రమే నీటి వనరులపై ఆధారపడి ఉన్నాయి

ప్రైవేటు పెట్టుబడిదార్లపై రైల్వేబోర్డు మమకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

తన స్వంత వర్క్‌షాపులను పూర్తి పనిలేకుండా వున్న స్థితిలో రైల్వేశాఖ పనుల్ని ప్రైవేటు పరిశ్రమలకు కంట్రాక్టు యిచ్చే పాయనకి రైల్వేబోర్డు పాల్పడటంతో, రైల్వేవర్క్‌షాపుల ఉత్పత్తి శక్తి వృథా అవుతున్నదని, అఖిలభారత రైల్వేమన్స్ ఫెడరేషన్ ఈ రోజు రైల్వే బడ్జెట్‌పై తన అభిప్రాయాన్ని వివరిస్తూ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపింది.

వర్క్‌షాపుల నిర్మాణంకోసం లక్షలకొద్దీ రూపాయలు ఖర్చుపెట్టి, తమ స్వంతపనిని అక్కడ చేసుకోకుండా ప్రయివేటు రంగానికి యివ్వటంలో ఔచిత్యం ఏమిటని ప్రశ్నించింది.

ప్రైవేటు పెట్టుబడిదార్ల వత్తిడికి లొంగి రైల్వేశాఖను నష్టం కల్గించే పద్ధతిని రైల్వేబోర్డు పాల్పడిందని ఉద్యోగుల ఫెడరేషన్ విమర్శించింది.

ఉన్న ఉత్పత్తి శక్తిని సరిగా వినియోగించుకోకపోవటంవల్ల సరాసరి ఉత్పత్తి వ్యయం అధికం అవుతున్నదని అన్నది.

ప్రయివేటు పరిశ్రమాధిపతుల వత్తిడికి లొంగి విడుదు ఆర్థికమాంద్యం తీవ్రంగా వున్న రోజుల్లో రైల్వేబోర్డు వ్యయాన్ని తగ్గించింది.

రైల్వేల పని విధానం గురించి, పెట్టుబడుల విధానం గురించి పరిశీలనకు పార్లమెంటుకి కమిటీని ఒకదానిని నియమించాలని కోరింది.

ఫెడరేషన్ విడుదల చేసిన ప్రకటనలో యింకా యిలా వుంది.

"గత కొంతి సంవత్సరాలుగా రైల్వే శాఖ అనుభవించిన సంపన్నత వట్టి బూటకమని యిప్పుడు తేలింది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో, మితరవాణా సౌకర్యాల అభివృద్ధి చెందకపోవటంతో, పోటీ లేకపోవడం రైల్వే శాఖకు లాభాలు కన్పించాయి. ఆ పరిస్థితి యిక యిప్పుడులేదు. ఆర్థిక వ్యవస్థ చిక్కున పడేసరికి రైల్వే శాఖ పనికూడా అస్తవ్యస్తంగా పడింది.

ఈ పరిస్థితిని తక్కువపర్చటానికి ప్రభుత్వానికి ఒక సమగ్రమైన రవాణా విధానం వుండాలి. అన్నిరకాల రవాణాలకు ఎదో సమన్వయం వుండాలి ఈ సమన్వయం లేకపోవడం, రైల్వేలకు యిచ్చిన రవాణా పని తక్కువ అయ్యింది

తరచు రవాణా ఛార్జీలను, ప్రయాణీకుల ఛార్జీల రేట్లను పెంచటం అంటే దేశానికి ప్రజలకు హాని చేయటమే

రైల్వేలవంటి పబ్లిక్ కంపెనీలో మొదట ఖర్చులు తగ్గించుకోవటానికి యత్నించకుండా, పతిసారి ధరలు పెంచినపుడు రవాణా రేట్లు పెంచటం ప్రారంభించితే దేశార్థిక వ్యవస్థే కంట్రోలులో లేకుండా పోతుంది.

భారత దేశంలో రైల్వే రవాణా ఛార్జీలు తక్కువని ప్రభుత్వం చెప్తున్న వాదన వాస్తవమైనదికాదు. రైల్వే ఛార్జీలు, రవాణా రేట్లు, ఆయా దేశాలలో ప్రజల తలసరి ఆదాయాన్నిబట్టి వుంటాయి. భారతదేశంలో తలసరి ఆదాయం మిగతా చాలా దేశాల్లోకంటే తక్కువ. అటువంటప్పుడు ఆ దేశాలలో ఉన్నంత రవాణా రేట్లు ఇక్కడి ఎలా వుంటాయి?

విజయవాడలో బ్యాంక్ ఉద్యోగుల ప్రదర్శన

సామాజిక అజమాయిషీ బిల్లుకు నిరసన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 26

బ్యాంకులపై సామాజిక అజమాయిషీ అనే పేరుతో ఉద్యోగుల హక్కుల్ని హరించే బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఇక్కడ విజయ బ్యాంకులకు చెందిన దాదాపు 4 వందలమంది ఉద్యోగులు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

ఈ ప్రదర్శనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర బ్యాంక్, బ్యాంకి ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, విజయవాడ సహకార బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి ప్రధాన వీధులగుండా వీధి ప్రదర్శన జరుపుకుంటూ ఇక్కడి ఎన్.టి.ఆర్. ఎన్. టి. ఓల్ హాలులో సమావేశమయ్యారు.

"మొరార్జీ కార్మిక వ్యతిరేక విధానం నశించాలి" సామాజిక అజమాయిషీ బిల్లు రద్దు కావాలి "ప్రభుత్వం. బ్యాంకు యజమానులకు కుట్ర సలహాలు" అనే నినాదాలతో బ్యానర్లు చేబూని నినాదాలిస్తూ ఊరేగింపు జరిపారు.

ఎన్.టి.ఆర్ హాలులో సమావేశానికి శ్రీ జి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

తమ అధ్యక్షోపన్యాసంలో దేశ సాధ్యాన్నికి పాటుపడుతూనే వుంటే బ్యాంకులు అని ఇచ్చిన 2 వేల కోట్ల రూపాయల అప్పులో 25 శాతం బ్యాంకు డైరెక్టర్లకు వారి బంధువులకు మంజూరు చేశారని అందులో 50 శాతం అప్పులకు ఎస్కిరిటీలు హామీలు లేవని అన్నారు. రిజర్వు బ్యాంక్ లెక్కల ప్రకారం వ్యవసాయాభివృద్ధికి 0.21 శాతం మాత్రమే ఇవ్వటం జరిగిందని అన్నారు

తమవారి జీవితభీమా సంస్థ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ యస్. యన్. శాస్త్రి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం సోషలిస్టు అంటూ కాక పెట్టుబడిదారీ సంఘాలో ఎయిస్తోందని రాజకీయాలతో ఉద్యోగులు, విద్యార్థులు, సంబంధాలు పెట్టుకోవద్దని. ఆ రాజకీయాలను తమకు తమ అనుయాయులకు పరిమితం చేసుకొని కాంగ్రెసే మనకు రాజకీయ దైవత్వం లేనందువలన దేనిని ఇంత హీనస్థితికి తెచ్చిందని కాపుగ అందరూ రాజకీయంగా దైవత్వేపంతులుగ అవసరమని అన్నారు.

శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం మాట్లాడుతూ ఉద్యోగుల యూనియన్ హక్కుల రక్షణకై పోరాడే ఈ సంస్థలో పోటీ యూనియన్లు విచ్ఛిన్నకర శక్తులను పాల్పడటం వివారకరమని ఐక్యపోరాటానికి సహకరించాలని కోరారు.

సామాజిక అజమాయిషీ బిల్లులోని అంశాలు మూలంగా బ్యాంకులకు ఉద్యోగులపై నిరంకుశ పాలనను సాగించే అధికారం లభించి దండెలు, పదోన్నతులు ప్రమోషన్లు తప్పుతాయి.

మూడు గంటలతర్వాత సద్దుమణిగింది సభకు విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రామారావు అధ్యక్షతవహించారు.

గవర్నర్ ధర్మవీర ఉపసంహరణ జరగాలి

ప. బెంగాల్ ఐక్యసంఘటన డిమాండ్

కలకత్తా, ఫిబ్రవరి 26

పక్షపాతవైఖరి అవలంబించిన బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీరను తొలగించాలని నేడు ఇక్కడ జరిగిన సమావేశంలో పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన డిమాండ్ చేసింది.

గవర్నరును తొలగించాలని చేసిన డిమాండ్‌కు కారణాలను రాష్ట్రపతికి వివేదిక రూపంలో అందజేస్తామని ఐక్యసంఘటన ప్రతినిధి పత్రికలవారికి తెలియజేశారు.

తొలగింపు ప్రారంభంలోగా మధ్యంతర ఎన్నికలు జరిపించాలని శాసనోల్లంఘన సందర్భంలో అరెస్టయిన రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని వీరు డిమాండ్ చేశారు.

పశ్చిమ బెంగాల్ ఎదుర్కొంటున్న ఆహార సమస్యను తొలగించేందుకు ఇతోధికంగా ఆహార ధాన్యాలను సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సమావేశం కోరింది

ప్రతిపక్షాల బలాబలాలు

ప్రధాని ఆరోపణలకు ఎస్. ఎమ్ జోషి విమర్శ

జబల్‌పూర్, ఫిబ్రవరి 26

గత ఒక సంవత్సరంలోనూ ప్రతిపక్షాలు తమ బలాన్ని కోల్పోయాయని ఇటీవల ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఎస్.ఎస్.పి నాయకుడు ఎస్. ఎమ్ జోషి నేడిక్కడ తిరస్కరించారు.

ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ బలం ఏ మాత్రమైనా పెరిగిందా అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు.

రాష్ట్రపతి పాలన కాంగ్రెస్‌కు బలాన్ని చేకూర్చలేదనీ, ప్రజలు మాత్రమే రాజకీయ పార్టీల బలాబలాలను నిర్ణయించగలరనీ ఆయన అన్నారు.

సభలు-సమావేశాలు

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం మార్చి 5 వ తేదీ ఆదివారం 10 గంటలనుండి సాయంకాలం వరకు విజయవాడ జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగును.

• • •

కృష్ణా జిల్లా రైతులను కార్యకర్తల సమావేశం మార్చి 4 వ తేదీ సాయంకాలం 3 గంటలకు విజయవాడ జిల్లా రైతులను ఆఫీసులో జరుగుతుంది.

• • •

గుంటూరు జిల్లా దుగ్గిరాల టర్మిరిక్ మరియు జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ సభ వార్షికోత్సవం దుగ్గిరాలలో ఫిబ్రవరి 29 వతారీఖు జరుగుతుంది.

• • •

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశం నెల్లూరు జిల్లాపార్టీ కార్యాలయంలో మార్చి 2, 3 తారీఖులలో జరుగుతుంది. సమావేశం రెండవతేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతుంది. రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు శ్రీ తిప్పలదొడ్డి యీ సమావేశంలో పాల్గొంటారు. సమస్త సమాలంలో సమావేశానికి హాజరు కావలసిందని జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ ఏ. రామారావుమ్మ కోరుతున్నారు.

• • •

శ్రీకాకుళంజిల్లా ఆర్డ్స్ అండ్ క్రాఫ్ట్ వర్కు సమావేశం మార్చి 3 వ తారీఖు ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం బస్సు స్టాండువద్ద గల ఎరిమెంటరీ స్కూలులో జరుగుతుంది.

• • •

పశ్చిమ గోదావరిజిల్లా, నిడదవోలులో డాక్టర్ వి. యస్. యన్. రాజు నివాస భవనమున్న లింగమూర్తి జయంతి 24 వ వార్షికోత్సవం మార్చి 3 వ తేదీన జరుగుతుంది

$3\frac{1}{2}$ లక్షల టన్నుల సోవియట్ కిరోసిన్ దిగుమతి: ఒప్పందంపై సంతకాలు పూర్తి

బొంబాయి, ఫిబ్రవరి 26

ఈ యేడాది సోవియట్ యూనియన్ నుండి 3,60,000 టన్నుల కిరోసిన్‌ను దిగుమతి చేసుకోవటానికి వీలుగా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సోవియట్ యూనియన్‌తో కుదుర్చుకున్న ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి

ఐ.ఓ.సి. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కపూర్ కిరోసిన్ భారతదేశం తరపున, బొంబాయిలోని సోవియట్ వాణిజ్య ప్రతినిధి ఐ. ఎ. కుర్నోర్ సోవియట్ యూనియన్ తరపున ఒప్పందంపై సంతకాలు చేశారు.

భారతదేశంలో ఉత్పత్తిఅయ్యే కిరోసిన్ జాతీయ అవసరాలను 85 శాతం మేరకే తీర్చగలదని, మిగతాది సోవియట్ నుండి దిగుమతి చేసుకుంటుందని శ్రీ సింగ్ అన్నారు. రూపాయల చెల్లింపు ప్రాతిపదికపై కుదిరిన ఈ ఒప్పందంవల్ల భారతదేశానికి 3 కోట్లు విలువ ద్రవ్యం పొదుపు అవుతుంది.

గుంటూరు జిల్లాలోని తెనాలి గరికపాడు గ్రామంలో గ్రామ పోస్టాఫీసు ఏప్రిల్ 24 వ తారీఖున ప్రారంభించబడినది.

65 ఏండ్లవయసుల రాజకీయ నాయకుల పదవీ విరమణ

శ్రీ వినోభాభావే సూచన

బరోలి, ఫిబ్రవరి 26

హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో పాటే రాజకీయ నాయకులు కూడా 65 ఏండ్ల వయస్సువారైనే రిటైర్ కావాలని సర్వోదయ నాయకుడు శ్రీ వినోభాభావే నేడిక్కడ సూచించారు.

ఒక కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఆయన వృద్ధ నాయకులు ఉద్యోగాలు పోయినా, కనీసం యువక నాయకులయినా ఈవిషయంపై ఒక తీర్మానం చేయాలన్నారు.

ఏజెంట్లు కావలెను

మాయొక్క పెరిలిన్ ఫ్లాటెంట్ వస్త్రంగులు మరియు సూటింగులకు ఆర్డరు బుక్ చేయుటకు మంచి కమిషన్ పద్ధతిపై ఏజెంటు కావలెను. ఉచిత కాంపిల్సుకు వ్రాయండి.

Evershine Fabrics, Ludhiana-1.

ఏజెంట్లు కావలెను

'జాపెక్స్' అల్ పర్పస్. పోర్టబుల్ ట్రాన్సిస్టరులకు అమ్ముటకు పార్ టైమ్ మరియు ఫుల్ టైమ్ ఏజంట్లు కావలెను. 35% కమిషన్ మరియు టి. ఎ. ఇవ్వబడును.

సాంపిల్ ట్రాన్సిస్టరుకు వ్రాయండి.

JAPEX (India) (VA-58)
P. B. 1405, Delhi-6.

EDUCATIONAL

"Account Test ;- Andhra Pradesh: for Executive Officers Subordinate Officers Parts: I, II, P. W. D. Headmasters & Deputy Inspectors. Tests & Zilla Praishad Tests. Pos al Tuition Offered. Questions / Answeres & Summaries Also Available. For Above Tests.

Apply to ;
Account Test Institute,
Madras-8"



6 వికెట్లతో భారత్‌పై న్యూజిలాండ్ ఘన విజయం

—రెండవ క్రికెట్ టెస్ట్ పోటీలో

క్రైస్ట్‌చర్చ్. (న్యూజిలాండ్) ఫిబ్రవరి 27

భారత, న్యూజిలాండ్ క్రికెట్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న రెండవ టెస్ట్ పోటీలో నేడు 5 వ రోజున న్యూజిలాండ్ జట్టు 6 వికెట్లతో గెలుపొందింది. భారత జట్టు మొదట బ్యాటింగ్ చేసి 1 15తో సమాప్తమైంది.

అంతకు ముందు భారత జట్టు రెండవ ఇన్నింగ్స్ 301 పరుగులకు పూర్తయింది. దీనితో న్యూజిలాండ్ జట్టు గెలవాలంటే 88 పరుగులు చేయాల్సి వచ్చింది.

న్యూజిలాండ్ జట్టు బాటింగ్ ప్రారంభించి భోజన విరామసమయానికి 2 వికెట్లనష్టానికి 62 పరుగులు చేసింది.

నిన్నటిస్కోరు 8 వికెట్లకు 258 పరుగులతో ఈ ఉదయం ఆట ప్రారంభించిన భారత జట్టు మిగతా రెండువికెట్లనూ 13 పరుగులకే పోగొట్టుకుంది. నాట్ అవుట్ 29 పరుగులు, బేడీ 5 పరుగులు కులకర్ణి 1 నాట్ అవుట్.)

న్యూజిలాండ్ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి బోల్ట్‌పై ఏమీ స్కోరు లేకుండానే ముగ్గురు వికెట్లు కోల్పోయింది. 31 పరుగుల తరువాత హారింగ్ (5 పరుగులు)కు కోల్పోయింది

పోలీసుజట్టు క్వార్టర్ ఫైనల్సు చేరిక

నిజాంకప్పు ఫుట్ బాల్‌లో

హైదరాబాదు ఫిబ్రవరి 28

ఇక్కడ జరుగుతున్న నిజాం గోల్డుకప్పు ఫుట్‌బాల్ పోటీలో నేడు సెంట్రల్ పోలీసు లైన్స్ జట్టు కోర్టు టాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్బు జట్టును 3.2 గోలులతో ఓడించి క్వార్టర్ ఫైనల్సు చేరుకుంది

పోలీసు జట్టు క్వార్టర్ ఫైనల్సులో బెంగుళూరు XI జట్టుతో ఆడుతుంది.

టూర్నమెంటు జట్టు ఆట ప్రారంభించిన 15వ నిముషంలోనే సెంటర్ ఫార్వర్డు మహ్మద్ యూసఫ్ ఒక గోలు చేశాడు. 10 నిముషాల తరువాత పోలీసు జట్టు గోలు చేసి సమానమైంది. 5 నిముషాల తరువాత ఇన్‌సైడ్ రైట్ అహ్మద్ హుస్సేన్ మరొక గోలు చేశాడు.

ఒలింపిక్ పోటీలు కొనసాగింపు

ఆఫ్రికా సోషలిస్టుదేశాలు పాల్గొనకపోయినా

లండన్, ఫిబ్రవరి 28

ఆఫ్రికాదేశాలకు సంఘీభావ సూచకంగా సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాలు మెక్సికోలోనికి పోలీసుబహిష్కరించినా పోలీసుజట్టుతాయని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘ అధ్యక్షుడు అవేరీ బ్రుండేజ్ నేడిక్కడ అన్నారు.

ఒలింపిక్ పోటీలను బహిష్కరించాల్సిన ఆఫ్రికా దేశాల క్రీడా సమాఖ్య నిర్ణయం 'రాజకీయ' కారణాలతో కూడుకున్నట్టిదని ఆయన అన్నారు.

బార్బడాస్ ఎమ్.సి.సి. పోటీ డ్రా

బ్రిడ్జిటౌన్ (బార్బడాస్) ఫిబ్రవరి 28

బార్బడాస్ క్రికెట్ జట్టుకు ఎమ్. సి. సి క్రికెట్ జట్టుకు మధ్య 4 రోజులుగా ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీ నేడు డ్రాగా అంతమైంది.

స్కోరు ఎమ్. సి. సి. 5 వికెట్లకు 578 పరుగులు డిక్లేర్. బార్బడాస్ 276 5 వికెట్లకు 181.

వాలీబాల్ ట్రోఫీ

తిరిగి ఆంధ్ర పోలీసు జట్టు వశం

కొట్టాయం, ఫిబ్రవరి 28

దక్షిణ మధ్యరైల్వే జట్టును 2 3 గేములతో ఓడించి ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు దక్షిణాసియా మెమోరియల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకుంది.

నేడిక్కడ జరిగిన ఫైనల్ పోటీలో ఆంధ్ర పోలీసుజట్టు 8.15, 10.15 స్కోరుతో మొదటి రెండు గేములూ కోల్పోయింది

అయితే నిలదొక్కుకుని ఆడి తరువాతి 3 గేములను వరుసగా 15.3, 15 7, 15.6 స్కోరుతో గెలిచి ఛాంపియన్ షిప్‌ను సాధించింది.

6 గోలుల తేడాతో

విశాఖ జట్టు గెలుపు

ఎగ్జిబిషన్ ఫుట్ బాల్ పోటీలో

విశాఖపట్టణం, ఫిబ్రవరి 28

నేటి సాయంత్రం ఇక్కడి పోలీసు గ్రౌండ్సులో జరిగిన ఒక ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ పోటీలో విశాఖపట్టణంజిల్లా XI జట్టు 6 గోలులతో హైదరాబాదు ఆర్సనెల్స్ జట్టును ఓడించింది.

ఆట సగభాగానికి 4.0 గోలులతో విశాఖపట్టణం జట్టు పై చేయిగా ఉంది

చిన్నారావు 2 గోలులూ, తింక్ 2 గోలులూ బుచ్చిరాజు, సురేష్ వరి ఒక గోలూ చేశారు

నిన్న ఒక పోటీలో విశాఖపట్టణం జట్టు 3.0 గోలులతో దక్కన్ డైనమోస్ జట్టును ఓడించింది.

'తమిళనాడు విముక్తి సంఘటన' ఆవిర్భావం

మధురై ఫిబ్రవరి 28

మధురై విద్యార్థుల హిందీ వ్యతిరేక ఆందోళన సమితిని 'తమిళనాడు విముక్తి సంఘటన'గా మార్చాలని నిన్న రాత్రి జరిగిన సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో నిర్ణయించారు

కోయంబత్తూరు, సేలం, రామనాథపురం, కన్యాకుమారి, మద్రాసు నుండి హాజరైన సుమారు 200 మంది విద్యార్థి ప్రతినిధులు సమావేశంలో పై నిర్ణయం చేశారు.

"అనుకూలమైన పరిష్కారమార్గం ఏదీ అధికారుల వద్దనుండి రానందున, కేంద్రం నుండి తమిళనాడు విముక్తికి ఉద్యమాన్ని ప్రారంభించడం మినహా మరోమార్గంలేదని" ఆ తీర్మానంలో అభిప్రాయపడినట్లు. యిక నుంచి తమ ఉద్యమం తమిళనాడు విముక్తి సంఘటనగా పనిచేస్తుందని సమితి ప్రతినిధి తెలియజేశారు.

కోయంబత్తూరులోని ప్రభుత్వ అగ్రికల్చరల్ కాలేజీ, వ్యవసాయ కళాశాల ప్రభుత్వ సాంకేతిక కళాశాలలో నేటి ఉదయం హిందీ వ్యతిరేక విద్యార్థి ప్రదర్శకులు స్వతంత్ర తమిళనాడు జెండాలను ఎగురవేశారు

మార్చి 28 న గోర్కీ తపాలా బిళ్ల విడుదల

తంతి తపాలాశాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

గోర్కీ శత వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుపుటకై గత సంవత్సరం కజన్‌లో జరిగిన భారత-సోవియట్ సాంస్కృతిక సంఘ ఆధీన కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది. గోర్కీ శత వార్షికోత్సవం సందర్భంగా ఒక తపాలా బిళ్లను విడుదల చేయవలసినదిగా భారత ప్రభుత్వాన్ని కోరగా వారు అందుకు అంగీకరించారు. స్టాంపు నమూనా అప్పుడే ఆమోదం అయింది. సదరు హేను పైనల్ యీ తపాలా బిళ్ళ మార్చి 28 న తేదీన విడుదల చేయబడుతుంది భారత - సోవియట్ సాంస్కృతిక సంఘ ఆధీన కౌన్సిల్ సభ్యులు శ్రీ శివనారాయణ్ సింగ్‌హాన్ ఒక ఇంటర్వ్యూలో యీ విషయం చెప్పారు.

ఎనిమిది భాషల్లో - హిందీ, మళయాళం, బెంగాలీ, తెలుగు, కన్నడం, ఒరియా, డోగ్రీ, కాశ్మీర్‌భాషలలో గోర్కీ ప్రముఖ రచనల సంపుటాన్ని ప్రచురించనున్నట్టు తెలిపారు. త్వరలోనే ప్రచురింపబడుతుంది. సింధీభాషలోకూడా ప్రచురించడానికి కృషి జరుగుతున్నది.

రైలు ముందు విద్యార్థులు 'పికెటింగ్'

నియమితకాలంలో నడుపనందుకు

మధురై, ఫిబ్రవరి 28

మద్రాసు - తిరునల్వేలి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్న 30 మంది కళాశాల విద్యార్థులు యిక్కడికి అర్ధరాత్రి సమయంలో రైలుకు అడ్డు దాటుండు పికెటింగుకు దిగారు

ఈ రైలు ప్రతిరోజూ నియమిత కాలంలో ప్రయాణీకుల సౌకర్యాల పరిస్థితి కాలంలో నడిపేక చేయకపోతే పోతున్నామని రైల్వే సూపరింటెండెంట్ వచ్చి హామీ ఇచ్చేంతవరకు పికెటింగ్ కొనసాగిస్తామని వారు తెలియజేశారు. చివరకు ప్రయాణీకుల ప్రయత్నం వల్ల రైలు కదిలింది.

బర్మాకు రైల్వే బోగీల ఎగుమతి

తాతా కంపెనీచే

కలకత్తా, ఫిబ్రవరి 28

ప్రైవేటు రంగంలో తయారైన వాగను మీటర్‌గేజ్ డీజిల్ రైల్వేబోగీలను నేడు యిక్కడనుండి బర్మాకు ఎగుమతి చేశారు.

బర్మారైల్వేల అవసరాల నిమిత్తం 34 డీజిల్ రైల్వేబోగీలను సరఫరా చేయవలసింది గా తాతా కంపెనీలకు ఆర్డరులు అందాయి. మిగతా బోగీలను ఈ సంవత్సరాంతంలోగా అందజేస్తామని వర్తకులవారితో ఒక అధికార ప్రతినిధి అన్నారు.

1968 మార్చి నెలలో బర్మా ఆర్డరు ఇచ్చినది. జపాన్, సర్బియా జర్మనీ, బెల్జియం, బ్రిటన్‌కన్నా తక్కువ ధరలో రైల్వే బోగీలను సరఫరా చేస్తామని తాతా కంపెనీ పేర్కొన్నది. ఈ తగ్గింపు జపాను పెట్టినట్టి ధరలకన్నా 30 శాతం తక్కువ. వీటి ఖరీదు రు. 75 లక్షల మనకు స్టెర్లింగు రూపంలో బర్మా చెల్లిస్తాంది.

విద్యార్థుల్లో అశాంతికి హేతువు

పరిశోధించాలని ప్రధాని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

విద్యార్థులను వారి క్రమశిక్షణా రాహిత్యానికి, ఊరికే విందించే తన్నా విద్యార్థుల అశాంతికి హేతువులను గూర్చి లోతుగా ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యూత్ కాంగ్రెస్ ప్రచురణ 'కృతి' అనే పుస్తకంలో వ్రాశారు

ప్రస్తుతవయసు యువకులకు చాలా క్లిష్టమైందనీ, ఆత్మసమన్వయ భావమైనమూలంగా నిర్వాహం. అశ పీడనించాయనీ ఆమె పేర్కొన్నారు. దేశాభివృద్ధి యువకుల సంక్షేమంతో ముడిపడి ఉందన్న విషయాన్ని యువకులు తెలుసుకోలేక పోతున్నారని ఆమె విచారాన్ని వ్యక్తీకరించారు.

పార్వతీపురంలో 585 వేసెక్టమీ ఆపరేషను

పార్వతీపురం, ఫిబ్రవరి 27

జనవరి 20 నుండి 24 వ తేదీవరకు శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు. మున్సిపల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంయుక్త శస్త్రచికిత్సలు జరిగాయి.

ఈ కేంద్రంలో 585 వేసెక్టమీ ఆపరేషన్లు జరిగాయి. శస్త్రచికిత్సలో 10 మంది వైద్య అధికారులు పాల్గొన్నారు.

లండన్‌కు ఒకేరోజున వేయిమంది ఆసియా వాసుల వలస: నైరోబీనుండి

నైరోబీ, ఫిబ్రవరి 28

గత గురువారంనాడు బ్రిటిష్ ప్రభుత్వం వలస ప్రజలపై ఆంక్ష విధించాలని నిర్ణయించడంతో నేడు ఒక్కరోజే 1,000 మంది ఆసియా వాసులు ఇక్కడ నుండి లండన్‌కు చేరుకున్నారు.

ఈ ప్రకటన వచ్చే గురువారంనుండి అమలులోకి వస్తున్నందువల్ల ఈరోజు నియమితకాలంలో నడిచే నాలుగువిమానాలు కాక అదనంగా 5 విమానాలను అద్దెకు తీసుకొని ఈ ప్రయాణం సాగించారు.

నైరోబీనుండి లండన్‌కు వారిని చేరవేసేందుకు అంతర్జాతీయ వాయు సంస్థ. కిలాయి విమానాల యజమానులు తమ విమానాలకు సరిపోయే ప్రయాణీకులు లభించడంలేదని వ్యంగంగా ప్రకటిస్తున్నారు.

సంయుక్త విధాయక్ దళ్‌కు మద్దతు

జనసంఘ్‌కు ఉత్తరప్రదేశ్ పి. యస్. పి. విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

విభేదాలను నివారించి తిరిగి సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వాన్ని కొనసాగించాలని నేను ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర పి యస్. పి కార్యదర్శి డాక్టరు రామమనోహర్ జనసంఘ్‌ను కోరారు.

పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావడం జనసంఘ్ చూడాలని ఇందుకుగాను శ్రీ చరణ్‌సింగ్ నాయకత్వానికి సహకారంగా ఆమోదం తెలపాలని ఆయన సూచించారు.

వియ్యూర్ జైలు

వార్డెన్లపై ఖైదీలదాడి

తిరూర్, ఫిబ్రవరి 28

వియ్యూరు సెంట్రల్ జైలులోని 500 మంది ఖైదీలు ఈరోజు వార్డెన్లపై దాడిచేసి చేతికి దొరికిన వస్తువులను వారిపైకి ప్రయోగించారు.

జైల్ హాస్పిటల్‌కు సహాయం చేసినపాలలో చింతపండును విషయమై దర్యాప్తుజరపటానికి వార్డెన్లు జైలు ఆవరణలోని వంటశాలకువచ్చిన సందర్భంలో ఈ సంఘటన జరిగింది. వార్డెన్లమీద పేళలూడా ఎవరూ రని జైలు అధికారులు అన్నారు.

ఈ వార్త అందినవెంటనే జిల్లాకలెక్టరు, పోలీస్ సూపరింటెండెంటు జైలుదర్శనానికి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

14 మంది కవులకు సాహిత్య అకాడమీ బహుమతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

దేశంలోని వివిధ భాషలలో ఉత్తమగ్రంథాలు రచించిన 14 మంది రచయితలను నేడు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ "సాహిత్య అకాడమీ అవార్డులను" బహూకరించారు.

అయితే ఆ భాగ్యం తెలుగు రచయితలకు మాత్రం దక్కలేదు.

బహుమతి గ్రహీతలనివారాలు: అస్సామీలో అమలేందు సాహిత్యరచయిత రైత్రోకోకనాథ గోస్వామి బెంగాలీ - తపస్వి ఓ తరంగిణీ రచయిత బుద్ధదేవబోస్ ఇంగ్లీషు రచయిత షాన్ సులబ్ రచయిత భవానీభట్టాచార్య; గుజరాతి రచన, గుజరాతి షాయిర్, ధ్వని స్వరూప్ ఆనంద్ పరిపత్తన డాక్టర్ సి. డి. పండిట్ హిందీ రచన 'అమృత్ అవుర్ విష్' రచయిత అమృతలాల్‌నాగర్, కన్నడ రచన శ్రీ మద్భగవద్గీత తాత్పర్య అధ్యాత్మిక ధర్మయోగి రచయిత గుండప్ప, కాశ్మీరీ రచన లాలాలేదీ ప్రవాహ రచయిత అమిన్ కమిల్; మళయాళ రచన తాయరలోని రచయిత ఉన్నికృష్ణన్ నాయర్, మరాఠీ రచన భాషా ఇతిహాస అభిధానకోశ్ రచయిత నారాయణ గోవిందవాల్కేర్, ఒరియా రచన ఒరియా సాహిత్య ఇతిహాస రచయిత సూర్యనారాయణదాస్ పంజాబీ రచన 'లూనా' రచయిత కవి కుమార్, సంస్కృత రచన చిత్రకావ్య కౌతుకమ్ రచయిత రామచంద్రశాస్త్రి, తమిళ రచన వారెన్ ఉలగమ్ రచయిత జగన్నాథన్, ఉర్దూ రచన ఎయిత్ అవాజ్ రచయిత ఖుర్షీద్ హైదర్ హైదర్‌కు బహుమతులు లభించాయి.

ఆగ్రా, ఫిబ్రవరి 27

అంతర్రాష్ట్రీయదొంగల ముఠాకు చెందిన ఏడుగురిని ఇక్కడ ఇతనూనుద్దౌలా గోరీవద్ద పోలీసులు నిన్న అరెస్టు చేశారు వీరు బొమ్మల దొంగతనాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది వారి నుండి పోలీసులు పారతనాన్ని స్వాధీనాన్ని వారు వారే జీవనం జరుపుకున్నారు. వీరు ఆగ్రా, మథురా, ఢిల్లీకి చెందినవారు.

దక్షిణ కొరియాకు 60 లక్షల టన్నుల ముడి ఇనుము

భారత్ నుండి ఎగుమతికి సంప్రదింపులు

మద్రాసు ఫిబ్రవరి 28

దక్షిణకొరియాలో ఒక సంవత్సరంలో పూర్తికానున్న ఉక్కు ఫ్యాక్టరీకి భారత్ నుండి ప్రతి సంవత్సరం 60 లక్షల టన్నుల ముడి ఇనుం దిగుమతి చేసుకొనేందుకు వీలుగా భారత్‌తో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకోడానికి సంప్రదింపులు జరుపుతున్నట్లు ఢిల్లీలోని దక్షిణకొరియా రాయబారి నేడిక్కడ ఒకప్రకటనా గోష్ఠిలో చెప్పారు.

1961 సంవత్సరానికి తమదేశానికి సుమారు 900 రైలు వాగన్లు, 180 కోటేజ్, 1,02 000 టన్నుల రైలుపట్టాలు అవసరమవి. వాటిఖరీదు సుమారు 2 కోట్ల డాలర్లు అవుతుందని అన్నారు.

వీటివిషయంలో భారత్‌నుండి కొనేవస్తువులకు ఆంక్షలు తొలగించడంతో, 50 వేలటన్నుల రైలుపట్టాలను జపాన్‌కు ఆర్డరుఇచ్చినట్లు అయినప్పటికీ, మిగతా 50 వేల టన్నుల పట్టాలను హిందూస్థాన్ ఉక్కుఫ్యాక్టరీ కొనేటట్లు యిచ్చినట్లు తెలియజేశారు.

సుమారు కోటి 10 లక్షల డాలర్ల విలువ చేయు 600 వాగన్లను, 450 ఆయిల్ టాంక్ లను దక్షిణకొరియాకు భారత్ నుండి రవాణా అవుతున్నట్లు, ఆర్డరుపై రవాణా పూర్తి అవుతుందనీ అన్నారు.

300 టన్నుల బరువు వెంట్రుకలు కూడా భారత్ నుండి ఖరీదు చేస్తామనీ, వాటి ఖరీదు సుమారు కోటీ ఎనిమిది లక్షల డాలర్లు అవుతుందనీ అన్నారు.

సుమారు 4 లక్షల డాలర్ల విలువ చేయు కుటుంబ నియంత్రణ సాధనాలను భారత్‌కు యీ నెలలో కొరియా ఎగుమతి చేసిందని అన్నారు.

ఫిరోజ్ గాంధీ వైద్య కళాశాల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

కీర్తిశేషులు ఫిరోజ్‌గాంధీ జ్ఞాపకార్థం త్వరలో హర్యానాలో ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేయబడుతుంది.

అఖిలభారత ఫిరోజ్‌గాంధీ స్మారక సంఘం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప గోవాలో నేడిక్కడ ఏర్పాటు చేసిన ఒక విందులో ఆ సంఘం కార్యదర్శి పై విషయం తెలియజేశారు.

శ్రీ వేలమందికి విందు

ప్రధాని కుమారుని వివాహ సందర్భంలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కుమారుడు శ్రీ రాజీవ్ వివాహ సందర్భంలో ఏర్పాటు చేసిన విందులో 3 వేలకు పైగా అతిథులు హాజరైనారు.

ఇందులో కేంద్రమంత్రి మండలినభ్యులు, రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులు మొత్తం కాబినెట్‌కూడా కలదు.

కేరళ ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె ప్రయత్నాల విరమణ

ముఖ్యమంత్రి హామీవల్ల

తిరువనంతపురం, ఫిబ్రవరి 28

కేరళలో నేటినుండి సమ్మె ప్రారంభించతలపెట్టిన క్లిరికలరగతి ప్రభుత్వోద్యోగులు నేడు తమసమ్మె ప్రయత్నాలను విరమించారు.

నేడిక్కడ జరిగిన ఈ ఉద్యోగుల కార్యాచరణ సమితి అత్యవసర సమావేశం. తమ కోర్కెలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి తగు చర్యలు తీసుకొంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన దృష్ట్యా సమ్మె విరమించాలని నిర్ణయించింది.

అలాగే తరగతి ఉద్యోగులు గత కొద్ది రోజులుగా దరాదారిగా జరుగుతున్న లైట్‌అవుట్ సత్యాగ్రహాన్నికూడా విరమించాలని నిర్ణయించబడింది.

మా తండ్రిగారైన
జిల్లెల్ల మూడి సుబ్బయ్యగారు
(మజేదారు)
19-2-68 నేడే సోమవారం
ఉదయం 7 గంటలకు స్వర్గస్థులైనారు
4-3-68 నేడే సోమవారం ఏలూరు
తూర్పు వీధిలో మా స్వగృహమున
పెద్ద కార్యము జరుపబడును
ఇట్లు
ఏలూరు, 23-2-68.
జిల్లెల్ల మూడి నరసింహారావు, కూరపాటి అంజమ్మ,
వంకినేని రత్నమాణిక్యాంబ, గారపాటి నిష్టురియాదేవి.

GIFT
12-sheet multi-coloured calendar, 1968. 2 Year and 3 Year subscribers will receive, in addition, calendar for 1969 and 1969, 1970 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

SOVIET UNION — ILLUSTRATED MONTHLY — Subscription: 1-Year 7.00; 2-Year 11.00; 3-Year 14.00
SOVIET WOMAN — MONTHLY MAGAZINE — Subscription: 1-Year 6.00; 2-Year 7.00; 3-Year 10.00
Moscow NEWS — WEEKLY NEWS MAGAZINE — Subscription: 1-Year 4.00; 2-Year 7.00; 3-Year 9.00
Sports USSR — SPORTS MONTHLY — Subscription: 1-Year 4.00; 2-Year 6.00; 3-Year 8.00
Soviet Film — SCREEN MONTHLY — Subscription: 1-Year 6.00; 2-Year 10.00; 3-Year 16.00
Culture and LIFE — CULTURAL MONTHLY — Subscription: 1-Year 7.00; 2-Year 11.00; 3-Year 14.00
INTERNATIONAL AFFAIRS — FOREIGN AFFAIRS MONTHLY — Subscription: 1-Year 7.00; 2-Year 11.00; 3-Year 14.00
SOVIET LITERATURE — LITERARY MONTHLY — Subscription: 1-Year 7.00; 2-Year 11.00; 3-Year 14.00
New TIMES — POLITICAL WEEKLY — 1-Year 8-00; 2-Year 9-00; 3-Year 12-00

Subscription Campaign

COMPETITION 1968

	GIFT
Collectors upto 50 subscribers	A Diary for 1968
Collectors of 51 to 100 subscribers	Russian Wooden Doll
Collectors of 101 to 250 subscribers	Alarm Clock
Collectors of 251 to 500 subscribers	Electric Shaver
Collectors of 501 to 1000 subscribers	Wrist Watch
Collectors of 1001 to 2000 subscribers	Camera
Collectors of above 2000 subscribers	Transistor Radio

All the above collectors will receive, in addition, a Diary for 1968.

A JOURNEY THROUGH SOVIET UNION

SUBSCRIBE NOW

ADMARK

Authorised Agents:
Visalaandhra Publishing House
ELURU ROAD CENTRE — VIJAYAWADA - 2
Visalaandhra Book House
SULTAN BAZAR — HYDERABAD

వేలము నోటీసు

పెడన గ్రామ పంచాయితీ (కృష్ణాజిల్లా)

పెడన గ్రామ పంచాయితీ తాలూకా 1968—69 సంవత్సరంకు ఈ దిగువ సూచించిన వేలము 4—3—68వ తేదీ సోమవారం సాయంత్రం 3 గంటల నుండి పెడన గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలం వేయబడును గాన తెలియజేయడమైనది. వేలంలో పాల్గొనగోరువారు ఆయా అయిటముల కెదురుగా చూపబడిన వేలం డబ్బాలకు చెల్లించి అస్తి ధృవపత్రము దాఖలు చేసి వేలంలో పాల్గొనవచ్చును. వేలం నిబంధనలు తదితర వివరములు గల పత్రములు పంచాయితీ కార్యాలయము నుండి పొందవచ్చును.

వరుస నెంబరు	అయిటము వివరము	వేలం ధరావతు
(1)	కూరగాయలు, పండు, పువ్వుల రోజువారీ మార్కెట్టులో రుసుములు వసూలు చేసుకునే హక్కు.	రూ. 100
(2)	రోజువారీ మత్స్య మాంసాదుల మార్కెట్టు మరియు వారి ప్రస్తుత మార్కెట్టులో రుసుములు వసూలు చేసుకునేహక్కు	రూ. 200
(3)	రోజువారీ కబేళాలో రుసుములు వసూలు చేసుకునే హక్కు	రూ. 50
(4)	రోజువారీ బస్సు స్టాండులో రుసుములు వసూలు చేసుకునేహక్కు	రూ. 50
(5)	రోజువారీ బండ్ల దొడ్డిలో రుసుములు వసూలు చేసుకునే హక్కు	రూ. 50

పెడన గ్రామ పంచాయితీ కార్యాలయము ది 23.2.68 } [సం] యల్. కోటిలింగం ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

మార్క్సిస్టు లెనినిస్టు మౌలిక సూత్రాలు

	పేజీలు	రు. పై.
1. గతితార్కిక భౌతికవాదం	250	1.50
2. చారిత్రక భౌతికవాదం	194	1.50
3. పెట్టుబడిదారీవిధానపు అర్థశాస్త్రం	194	1.50
4. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సిద్ధాంతం, ఎత్తుగడలు	398	1.50
5. సోషలిజం, కమ్యూనిజం	421	1.50

ప్రతమ ముద్రణ అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రగతిశీల, ప్రజాతంత్ర ఉద్యమం ప్రకటనలను పొందగలిగింది. ఇది తమకు ఎంతో సహాయకరంగా వుందని అనేకమంది మార్క్సిస్టు ప్రచారకులు, ఆత్మాశ్రయులు ఉగ్గడించారు. ఒక సమగ్రమైన శాస్త్రంగా మార్క్సిజం, లెనినిజాన్ని సులభగ్రాహ్యమైనరీతిలో శాస్త్రీయ పద్ధతిలో ఈ గ్రంథాలు విశదీకరిస్తున్నవని వారు మెచ్చుకొన్నారు. "మొదటి ముద్రణ స్వరూప, స్వభావాలలో ఎట్టి మార్పు రాకుండా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలోను సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభ ఆమోదించిన ఇతర డాక్యుమెంట్లలోనూ గల అమూల్యమైన భావాలను పొందుపర్చటం ద్వారా రెండవ ముద్రణ మరింత పరిపుష్ట మొనర్చబడింది. మొదటి ముద్రణపై పత్రికలు ప్రకటించిన సమీక్షలలోను, పాఠకులు లేఖలలో వెలిబుచ్చిన సూచనలను దృష్టిలో ఉంచుకొని రెండవముద్రణ రూపొందించబడింది.

వోసెజి అడ్రసు: ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైద్రాబాద్

ADMARK

విశాలాంధ్ర ప్రచురణ సమితి తరపున ఎడిటర్ ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొత్తగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు ఏటుకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆఫ్సెట్ ప్రింటర్స్, విజయవాడ-4.